# ప్రజాపక్షం

## జిల్లా అనుబంధం

హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు

మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

మంగళవారం | 20 జనవరి, 2026 | పేజీలు : 08


## ప్రజల వినతులకు వేగంగా పరిష్కారం చూపాలి



**ప్రజాపక్షం/వరంగల్ :** ప్రజల వినతులకు వేగంగా పరిష్కారం చూపాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద అన్నారు. వరంగల్ జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద హాజరై ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జి. సంధ్యారాణి, డీఆర్వో విజయలక్ష్మి, జడ్పీ సీఈఓ రామ్‌రెడ్డి, వరంగల్, నర్సంపేట ఆర్డీవోలు సుమ, ఉమా రాణి, డీడబ్ల్యుఓ రాజమణి, డీఎం అండ్ హెచ్‌వో డాక్టర్ సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు. మొత్తం 71 వినతులు స్వీకరించగా, వాటిలో రెవెన్యూ శాఖకు సంబంధించినవి 26, జీడబ్ల్యుఎంసీకి సంబంధించినవి 18, ఇతర శాఖలకు సంబంధించినవి 27 వినతులు స్వీకరించినట్లు తెలిపారు. స్వీకరించిన వినతులను సంబంధిత శాఖలకు ఎండార్స్ చేస్తూ, ఇప్పటివరకు పరిష్కారం కాని సమస్యలపై సంబంధిత శాఖల అధికారులు దరఖాస్తుదారులతో నేరుగా సంప్రదించి, సమస్యలను వేగంగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో డీబీసీడీఓ పుష్పలత, డీసీఓ నీరజ, ల్యాండ్ సర్వే ఏడి శ్రీనివాస్, తహసిల్దార్లు ఇక్బాల్, శ్రీకాంత్, ఇతర సంబంధిత జిల్లా అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

# ప్రజా రవాణాకు ప్రభుత్వం పెద్దపీట

**మంత్రి పొన్నం ప్రభాకర్**

**రేగొండలో రూ.3 కోట్ల 75 లక్షలతో నూతన బస్టాండ్ నిర్మాణ పనులకు శంకుస్థాపన**

**ప్రజాపక్షం/భూపాలపల్లి/రేగొండ:** ప్రజా రవాణాకు ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. భూపాలపల్లి నియోజకవర్గం రేగొండ మండల కేంద్రంలో 3 కోట్ల 70 లక్షల రూపాయలతో నిర్మించనున్న బస్సు షెల్టర్ నిర్మాణ పనులకు భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పి సంకేర్త్ తో కలిసి మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా రవాణాకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని, ఆర్టిసి పేదల సంస్థ అని అన్ని సౌకర్యాలు కల్పిస్తామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 95 డిపోలు 341 బస్టాండ్లు ఉన్నాయని రోజుకు 10 వేల బస్సులు తిరుగుతున్నాయని తెలిపారు. ప్రతిరోజు దాదాపు 65 లక్షల మంది ప్రయాణికులు ఆర్టీసీ బస్సులో ప్రయాణం చేస్తున్నారన్నారు. ప్రతి రోజు 35 లక్షల కిమి ఆర్టీసీ బస్సులు తిరుగుతున్నాయని తెలిపారు. ప్రతి గ్రామానికి ఆర్టీసీ బస్సు వెళ్లాలన్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంకల్పంతో ప్రతి గ్రామానికి బస్సులు తిరిగే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 3 బస్సులు, 3 వేల మందికి పైగా సిబ్బంది ఆర్టీసీ సంస్థలో పనిచేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 150 కోట్లతో బస్టాండ్లు అభివృద్ధి చేస్తున్నామన్నారు. ఆర్థిక సంక్షేమం ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం ఒకటవ తేదీని ఉద్యోగులకు వేతనాలు చెల్లిస్తున్నట్లు తెలిపారు. రానున్న మూడేళ్లలో సంస్థను మరింత అభివృద్ధి చేస్తామన్నారు. ఆర్టీసీ మనందరి సంస్థఅని దీనికి ఓనర్లు ఎవరూ ఉండరని ప్రజలే ఓనర్లు అని ఆయన స్పష్టం చేశారు. హైదరాబాద్ తదుపరి మేడారంలో మొట్టమొదటిసారి క్యాబినెట్ సమావేశం నిర్వహించామని ఆయన తెలిపారు. సారలమ్మ సమ్మక్క తల్లుల ఆశీస్సులతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు మాట్లాడుతూ, రేగొండ మండల కేంద్రంలో ఆర్టీసీ బస్సు సెంటర్ ఏర్పాటు చేయటం ప్రజల చిరకాల వాంఛ నెరవేరిందని తెలిపారు. బస్ షెల్టర్ నిర్మాణం వల్ల చిట్యాల, మొగల్లపల్లి, గోరికొత్తపల్లి, టేరికొత్తపల్లి, మొగుళ్లపల్లి మండలాల ప్రజలకు సౌకర్యవంతంగా ఉంటుందని తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, కార్పొరేషన్ ఈడీ సలోమన్, ఆర్ఎం విజయభాను, భూపాలపల్లి డిఎం హిందూ, ఆర్టిఓ సంధాని, ఆర్టీసీ ఆర్ఎం విజయ భాస్కర్, డిప్యూటీ ఆర్ ఎం భాను కిరణ్, డిప్యూటీ ఆర్ఎంఓ మహేష్, ఈఈ సింగ్, ఎమ్మార్వో శ్వేతరావు, ఎంపీడీవోలు వెంకటేశ్వరరావు, రాంప్రసాద్, గ్రామ సర్పంచ్ వారణాసి మౌనిక, జిల్లా నాయకులు గుటోజు కిష్టయ్య, పాల్గొన్నారు.



### గ్రామీణ ప్రాంత ప్రజలకు సేవచేయటం సర్పంచ్‌లకు

## దేవుడు ఇచ్చిన సువర్ణ అవకాశం

**జిల్లా కలెక్టర్ హైమావతి**

**ప్రజాపక్షం/ సిద్దిపేట :** గ్రామీణ ప్రాంత ప్రజలకు సేవ చేయటానికి సర్పంచ్‌లందరికి దేవుడు ఇచ్చిన సువర్ణ అవకాశం ..ఈ అవకాశాన్ని అతి పవిత్రంగా భావించాలని గ్రామపంచాయతీలో ఏ పనిచేసిన నిబద్ధతతో చేయాలని జిల్లా కలెక్టర్ హైమావతి సూచించారు. మీరందరు రకరకాల కష్టాలు పడి ఉన్నత స్థాయికి చేరుకున్నారన్నారు. సోమవారం సిద్దిపేట అర్బర్ మండలం మందపల్లి గ్రామంలో నేషనల్ అకాడమీ ఆప్ కన్స్ట్రక్షన్ లో పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధిశాఖ, టిజిఐఆర్‌డి వారి ఆధ్వర్యంలో నూతనంగా ఎంపికైన గ్రామపంచాయతీ సర్పంచ్‌ల శిక్షణ శిబిరాన్ని జిల్లా కలెక్టర్ హైమావతి ప్రారంభించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి జాతీయగీతాలాపనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మీ గ్రామంలో ఏం పనిచేయాలని, ఏలా చేయాలని. గ్రామాన్ని అభివృద్ధి పథంలో ఏలా తీర్చిద్దాలని ఒక ప్రణాళిక రూపోందించేందుకు శిక్షణ దోహదపడుతుందన్నారు. గ్రామపంచాయతీలో డ్రింకింగ్ వాటర్, పారిశుద్ధ్య, సిసి రోడ్లు, మొదటి ప్రాధాన్యతగా భావించాలన్నారు. గ్రామాల్లో ప్రజలకు డ్రై డే జరుగుతుందా అని పర్యావేక్షణ చేయాలన్నారు.ఈఅవకాశాన్ని సక్రమంగా వినియోగించుకోవాలన్నారు. మనకు మనమే న్యాయ నిర్ణేతలుగా అనుకొని మీరు చేసే కార్యక్రమాలు పదిమందికి ఉపయోగపడేలా పదికాలల పాటు మీరు చేసిన పనులకు గుర్తింపు లభించేలా పనిచేయాలన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి రవీందర్, డిఆర్‌డిఓ జైదేవ్‌ఆర్య, ట్రైనీ డిపిఓ వినోద్‌కుమార్,అధికారులు,సర్పంచ్‌లుపాల్గొన్నారు.




## వడ్డీలేని రుణాల పంపిణీ ప్రక్రియ త్వరితగతిన పూర్తి

**ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క**

**ప్రజాపక్షం/జనగామటౌన్:** మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం ప్రభుత్వం స్వయం సహాయక సంఘాలకు ప్రత్యేక పథకాల ద్వారా చేయూత అందించడం జరుగుతుందని ఈ క్రమంలో వడ్డీలేని రుణాల పథకంలో భాగంగా సభ్యులకు రుణాలు, ఇందిరమ్మ చీరల పంపిణీ ప్రక్రియ త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. సోమవారం రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా, శిశు సంక్షేమశాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క) సీఎస్ రామకృష్ణారావు, ఇతర అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, మెప్మా అధికారులు, బ్యాంకు అధికారులతో వడ్డీ లేని రుణాలు, ఇందిరమ్మ చీరల పంపిణీ అంశాలపై సమీక్ష సమావేం నిర్వహించారు. ప్రతి పట్టణం పరిధిలో ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ కార్యక్రమాల వివరాలు స్థానిక ప్రజాప్రతినిధులకు అందించాలన్నారు.ఈ వీసీలో కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

### మహిళా సంక్షేమానికి

## పెద్ద పీట వేస్తున్న సిఎం రేవంత్ రెడ్డి

**ఎంపి డాక్టర్ కడియం కావ్య**

**ప్రజాపక్షం/స్టేషన్ ఘన్ పూర్ :** మహిళా సంక్షేమానికి పెద్ద పీట వేస్తూ... మహిళల ఆత్మగౌరవాన్ని నిలిపేలా రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ చీరల పంపిణీ నిర్వహిస్తోందని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య, మాజీ ఉప ముఖ్యమంత్రి స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. స్టేషన్ ఘనపూర్ పట్టణ కేంద్రంలోని ఎస్ కన్వెన్షన్ లో నిర్వహించిన స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ పరిధిలోని మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులకు ఇందిరా క్రాంతి పథకం కింద ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణి కార్యక్రమానికి వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి, జిల్లా అదనపు కలెక్టర్ బెన్ షాలోమ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ మహిళల అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే సంకల్పంతో అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. అందులో భాగంగానే మహిళా సంఘాలకు ఆర్టీసీ బస్సులు, సోలార్ విద్యుత్ ప్లాంట్లు, పెట్రోల్ పంపులు, వ్యవసాయ రంగాలలో మహిళలు ముఖ్యమైన పాత్ర పోషించే విధంగా ప్రభుత్వం ప్రోత్సాహకాలు అందిస్తోందని పేర్కొన్నారు. ఒక ఏడాదిలో 50కోట్ల పనులు పూర్తి చేసి స్టేషన్ ఘనపూర్ రూపు రేఖలు మార్చుతానని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ లావణ్య శిరీష్ రెడ్డి, ఆర్డివో వెంకన్న, డీఆర్ డివో వాసంతి, మెప్మా పీడీ హర్షవర్ధన్, టీఎంసి వాణి శ్రీ, తహసీల్దార్, మహిళా సంఘాల అధ్యక్షులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**ప్రజాపక్షం/జనగామ:** ప్రజావాణి ద్వారా వచ్చిన ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్లు పింకేష్‌కుమార్, బెన్‌షాలోమ్ అధికారులను ఆదేశించారు. సోమవారం గ్రీవెన్ సందర్భంగా ప్రజా విజ్ఞప్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా నుండి వచ్చే దరఖాస్తులను స్వీకరించడమే కాకుండా ఆ సమస్యల పరిష్కరించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ఆయా శాఖల అధికారులు వాటిపై దృష్టి పెట్టి సాధ్యమైనంతర త్వరగా పరిష్కరించే దుకు కృషి చేయాలన్నారు. గ్రీవెన్స్ దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఉందనే విషయం మరిచిపోవద్దు అని, ప్రజల నుండి వచ్చే వినతులను ఎప్పటికైనా పరిష్కరించాల్సిన అవసరం ఉందన్నారు. ఎప్పటికి అప్పుడు వాటిని పరిష్కరిస్తూ, పరిష్కారం కోసం కృషి చేయాలన్నారు. వివిధ సమస్యలపై ఈ సందర్భంగా వినతి పత్రాలు అందజేశారు.

## ఉపాధిహామీ పనులు తనిఖీ

**ప్రజాపక్షం/రఘునాథపల్లి:** మండలంలోని నిడిగొండ గ్రామంలో జరుగుతున్న ఉపాధిహామీ పనులను సోమవారం పంచాయితీరాజ్ గ్రామీణ అభివృద్ధిశాఖ కమిషనర్ శృతి ఓజ, జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్‌తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీలలో భాగంగా ఉపాధి హామీ కూలీలకు రోజుకు రూ.307 చొప్పున వేతనాలు సకాలంలో చెల్లిస్తున్నారా లేదా అనే విషయాన్ని కమిషనర్ శృతి ఓజా ఎంపీడీవో శ్రీనివాసులును అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయంలో కంప్యూటర్ కేంద్రాన్ని పరిశీలించారు. ఈ తనిఖీలలో డీఆర్డీవో వసంత, ఏడీ ఆర్డీవో చంద్రశేఖర్, డీఎల్పీవో వెంకటరెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్లు, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కప్‌కు విద్యార్థులు ఎంపిక

**ప్రజాపక్షం/మంగపేట :** మండల క్లస్టర్ పరిధి నుంచి సీఎం కప్ 202526 రెండో ఎడిషన్ కొరకు సోమవారం మండల విద్యాధికారిణి పొదేం మేనక అధ్యక్షతన నిర్వహించిన కబడ్డీ కోకో వాలీబాల్ క్రీడలను మంగపేట ఉన్నత పాఠశాలలో పిడి నాగేంద్ర అధ్వర్యంలో ఆటలు నిర్వహించి ప్రతిభ కనబర్చిన విద్యార్థులు కబడ్డీలో నాగేందర్, భరత్, రామ్ చరణ్, అక్షయ, సాయి, లహరి, కోకోలో సాయి కిరణ్, రీత్విక, మనోజ్, వాలీబాల్ లో చరణ్, యస్వంత్, తేజ, విద్యార్థిని విద్యార్థులను మండలం నుంచి సీఎం కప్ కొరకు ఎంపిక చేశామని ఏంఈఓ పొదేం మేనక తెలిపారు.

## 108లో మహిళకు సాధారణ ప్రసవం. తల్లి, బిడ్డ క్షేమం

**గూడూరు/ప్రజాపక్షం:** 108 అంబులెన్స్‌లో సాధారణ ప్రసవంలో పండంటి మగబిడ్డకు జన్మనించిన ఘటన ఆదివారం రాత్రి చోటు చేసుకుంది. గూడూరు మండలంలోని సరస్వతి నగర్ కు చెందిన బానోత్ చందన అనే మహిళకు పురిటి నొప్పులు వస్తున్నాయని ఆమె కుటుంబ సభ్యులు 108 సిబ్బందికి ఫోన్ ద్వారా తెలుపగా వెంటనే స్పందించిన 108 సిబ్బంది ప్రసవ వేదనతో బాధపడుతున్న చందనను గూడూరు ప్రభుత్వాసుపత్రికి తీసుకువచ్చే క్రమంలో మార్గమధ్యలోని బ్రాహ్మణపల్లి వద్ద సాధారణ ప్రసవం జరిగి పండంటి మగబిడ్డకు జన్మనిచ్చిందని, తల్లి, బిడ్డ ఇద్దరూ క్షేమంగా ఉన్నారని ప్రథమ చికిత్స అనంతరం వారిని గూడూరు ప్రభుత్వాసుపత్రికి చేర్పినట్లు 108 సిబ్బంది తెలిపారు. సకాలంలో స్పందించి తల్లి, బిడ్డను కాపాడిన 108 టెక్నీషియన్ సుప్రియ, పైలెట్ రాజ్‌కుమార్ లను చందన కుటుంబ సభ్యులు, 108 జిల్లా మేనేజర్ బత్తిని మహేష్‌లు అభినందించారు.

## పాల శీతలీకరణ కేంద్రానికి శంకుస్థాపన: ఎమ్మెల్యే



**నడికూడ/ప్రజాపక్షం:** నడికూడ మండల కేంద్రంలో నిర్మిస్తున్న పాల శీతలీకరణ కేంద్రం (బీఎంసీ) భవనమునకు హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ తో కలిసి పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి శంకుస్థాపన చేశారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళలను కోటీశ్వరులను చేయడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం,మహిళల కోసం మహిళలతో ఏర్పడినది ఈ పరకాల ఇందిరా మహిళా డైరీ అని ప్రభుత్వ సహకారంతో అధికారుల కృషితో,రాజకీయాలకు అతీతంగా పరకాల డైరీని అభివృద్ధి చేసుకుందాం అని,మహిళల ఆర్థిక అభివృద్ధికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని,ప్రజల జీవితాల్లో వెలుగు నింపే మహా యజ్ఞం అని,ఈ యజ్ఞంలో పరకాల నియోజకవర్గ ప్రజలందరూ భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా,మండల అధికారులు,కాంగ్రెస్ నాయకులు, మహిళా సంఘాలు తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్‌లు నిష్పక్షపాతంగా పనిచేయాలి

**ప్రజాపక్షం/జనగామ:** గ్రామీణ అభివృద్ధిలో సర్పంచ్‌ల పాత్ర కీలకం అందుకే సర్పంచ్‌లు నిష్పక్షపాతంగా పనిచేయాలని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమీషనర్ శృతి ఓజా అన్నారు. గ్రామ సర్పంచ్‌ల మొదటి విడత శిక్షణ కార్యక్రమంలో సోమవారం జనగామలోని సిజెఐటి కళాశాలో ప్రారంభం అయ్యింది. పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమీషనర్ శృతి ఓజా ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా అమె మట్లాడుతూ ఈ శిక్షణ తరగతులు పల్లెల్లో సుపరిపాలన బాటలు వేయనుందని, గ్రామాల్లో అన్ని రకాల సమస్యల పరిష్కారానికి ఇవి ఉపయోగ పడనున్నాయన్నారు. భాధ్యతాయుతంగా సర్పంచ్‌లు పనిచేయాలని, అలాంటప్పుడు ప్రజా సమస్యలు పరిష్కారం కావడంతో పాటు సమస్యలు పరిష్కారం అయ్యే అవకాశం ఉంటుందన్నారు. సర్పంచ్‌లు బాగా పనిచేస్తేనే రాష్ట్ర స్థాయిలో వారి గ్రామాలకు మంచి పేరు వస్తుందన్నారు. పంచాయత్ రాజ్ చట్టంలో సర్పంచ్‌లకు పొందు పరిచిన అధికారాలు, విధులు తదితర అంశబూలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. గ్రామాల్లో శానిటేషన్ నిర్వాహణ, తాగునీటి ఎద్దటి వంటి వాటిపై దృష్టి పెట్టాలన్నారు.



జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాష షేక్ మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో సర్పంచ్‌ల పాత్ర కీలకమన్నారు. పంచాయతీ రాజ్ చట్టంలోని గ్రామ పాలన విధులు, అభివృద్ధి కార్యక్రమాలు, ప్రభుత్వ పథకాల అమలు, ఆర్థిక నిర్వాహణ, గ్రామీణాభివృద్ధి, విపత్తుల సమయంలో సర్పంచ్‌ల పాత్ర , డిజిటల్ సైన్, ఆదర్శ గ్రామ పంచాయతీల నిర్వాహణ తదితర అంశాలపై సర్పంచ్‌ల బాధ్యలపై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. విద్యా, వైద్యం, నిరుపేదలకు అందేలా సర్పంచ్‌లు కృషి చేయాలన్నారు. మానవత్వంతో పనిచేయాలని, డిటిజిల్ గవర్నెన్స్‌కి దోహద పడుతుందన్నారు. అనంతరం సర్పంచ్‌లకు ట్రైనింగ్ కిట్స్ అందజేశారు.

## ప్లాస్టిక్‌లు నా బ్యాగ్‌లోనే.. మా చెత్త మా ఇంటికే



**నడికూడ/ప్రజాపక్షం:** సమ్మక్కసారలమ్మ జాతర సందర్భంగా ప్లాస్టిక్ వ్యర్థాల నివారణకు హనుమకొండ జిల్లా నడికూడ మండలం ముస్త్యాలపల్లి గ్రామ పాఠశాల విద్యార్థుల వినూత్న ప్రయత్నం సమ్మక్కసారలమ్మ జాతరకు వెళ్లే భక్తులు ప్లాస్టిక్ వ్యర్థాలు,చెత్తను అడవిలో వేయకుండా పర్యావరణాన్ని కాపాడాలని కోరుతూ ముస్త్యాలపల్లి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు వినూత్న చైతన్య కార్యక్రమం చేపట్టారు."ప్లాస్టిక్‌లు నా బ్యాగ్‌లోనే","మా చెత్త మా ఇంటికే","అమ్మల ఆశీర్వాదంఅడవిని కాపాడితేనే"అనే నినాదాలతో విద్యార్థులు క్యారీ బ్యాగ్‌తో ప్రజలలో అవగాహన కల్పించారు.మేడారం జాతరకు వెళ్ళే ప్రతి ఒక్కరూ తమ వెంట ఒక క్యారీ బ్యాగ్ వెంట తీసుకెళ్లి అడవిని కాపాడాలని పిలుపునిచ్చారు.భక్తి అంటే దర్శనం మాత్రమే కాకుండా అడవిని,పర్యావరణాన్ని రక్షించడమూ మన కర్తవ్యం అనే సందేశాన్ని అడవి తరతరాల పాటు నిలవాలన్న ఉద్దేశంతో విద్యార్థులు చేస్తున్న ఈ ప్రయత్నం భక్తులలో మార్పు చైతన్యాన్ని కలిగించేలా ఉందని గ్రామస్తులు ప్రశంసించారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్,ఉపాధ్యాయులు పావని,సత్యపాల్ విద్యార్థులను అభినందించారు.

## ఆటల్లో గెలుపు ఓటములు సహజం

**ప్రజాపక్షం/కాటారం:** టల్లో గెలుపు ఓటముల సహజమని అథ్లెటిక్, చెస్ అసోసియేషన్ జిల్లా గౌరవ అధ్యక్షుడు పంతకాని సమ్మయ్య, జిల్లా అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి అన్నారు. సోమవారం జిల్లాకేంద్రంలో నిర్వహిస్తున్న చెస్ పోటీలను జిల్లా అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. 120 మంది క్రీడాకారులు పాల్గొన్న క్రీడల్లో 6 రౌండ్లలో నిర్వహించిన పోటీల్లో మొదటి బహుమతి విశ్వజిత్ సాయి, 10 వేలు, రెండవ బహుమతి అభిషేక్ 5 వేలు, మూడవ బహుమతి మధుశ్రీ 3 వేలు గెలుపొందగా విజేతలకు జిల్లా గౌరవ అధ్యక్షుడు పంతకాని సమ్మయ్య, జిల్లా అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి బహుమతులు ప్రధానం చేసారు. అనంతరం వారు మాట్లాడుతూ భూపాలపల్లి జల్లాలో చెస్‌అసోషియేషన్ ఏర్పాటు చేసి పోటీలు నిర్వహించడం అభినందనీయమని పోటీల్లో క్రీడాకారులు పాల్గొని విజయవంతం చేసారని ఈ సందర్భంగా విజేతలకు అభినందనలు తెలిపారు. చెస్ ఆడడంతో ఆలోచన, ఏకాగ్రత, ఆత్మవిశ్వాసం, సహనం పెరుగుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా చెస్ అసోసియేషన్ అధ్యక్షుడు కొటం రవి పటేల్, ఉపాధ్యక్షుడు గంట దేవదాస్,ముద్దం బాపు, ప్రధాన కార్యదర్శి బీరెల్లి మహేష్, కోశాధికారి ఎస్‌కె ఆసిఫ్, ముఖ్య సలహాదారుడు కుంభం రమేష్, కార్యదర్శులు కదారి విక్రమ్, ప్రకాష్, ఆత్మకూరు కుమార్, మారపాక రాజేంద్రప్రసాద్, ఈసీ సభ్యులు ఓదేలు, పాషా, మురళి, రాంనారాయణ, శ్రీరాములు, కిరణ్, మల్లేష్, ఆదర్శ విద్యాసంస్థల చైర్మెన్ కరుణాకర్ రావు, మహేష్ రెడ్డి డాక్టర్ ప్రధాన్ , ఇల్లా స్పోర్ట్స్ అధికారి రఘు, రాష్ట్ర ప్రధాన కోచ్ సంపత్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి రైతుకు రిజిస్ట్రేషన్ తప్పనిసరి



**ప్రజాపక్షం/దేవరుప్పుల:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే వ్యవసాయ సంక్షేమ పథకాలు, రాయితీలు పొందాలంటే ప్రతి రైతు తప్పనిసరిగా ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని పెద్దమడూర్ క్లస్టర్ ఏఈవో నల్ల భాస్కర్ సూచించారు. సోమవారం మండలంలోని చిన్న మడూర్ గ్రామంలో చేపట్టిన రెండో రోజు నమోదు ప్రక్రియను ఆయన పర్యవేక్షించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి అందే పెట్టుబడి సాయం, సబ్సిడీలు,ఇతర ప్రయోజనాలు నేరుగా రైతుల ఖాతాల్లో జమ కావాలంటే ఈ ప్రక్రియ అత్యవసరమని పేర్కొన్నారు. అర్హులైన రైతులందరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ మైదం జోగేశ్వర్, ప్రజాప్రతినిధులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదం జరిగితే ఎవరిది బాధ్యత

**ప్రజాపక్షం/వేలేరు:** వేలేరు మండలంలోని మల్లికుదుర్ల గ్రామంలోని రామాలయం దారిలో గత కొన్ని సంవత్సరాలుగా ప్రమాదపుఅంచులోని బావిలో చెత్తచెదారంతో నిండిపోయి దుర్గంధం వెదజల్లడంతో చుట్టుప్రక్కల వారికి ఇబ్బందులు తలెత్తడమేకాకుండా ఈదేవాలయంలో ప్రతియేడు శ్రీరామనవమి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరుగుతోంది ఇదేదారిగుండా వందలాది మంది భక్తులు ప్రయాణం చేయడం జరుగుతోంది కనుక ప్రమాదాలు జరిగితే దానికి ఎవరు బాధ్యత వహిస్తారని చుట్టుప్రక్కలవారు తెలియజేస్తున్నారు.ఇట్టివిషయంపై గ్రామసర్పంచ్ జక్కుల మౌనికసంపత్ యాదవ్ ను వివరణ కోరగా గ్రామంలోని దేవాలయం దారిలో చెత్తచెదారంతో కూడిన బావి ఉంది దానికి సంబంధించిన వారి దృష్టికి తీసుకువెళ్లి త్వరలోనే సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు.

## వీధీ దీపాలను పరిశీలించిన పంచాయితీరాజ్ శాఖఅధికారులు

**ప్రజాపక్షం/వేలేరు :** వేలేరు మండలంలోని మల్లికుదుర్ల గ్రామంలో సోమవారం పంచాయితీరాజ్ శాఖఅధికారులు వీధిదీపాలను పరిశీలించారు ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో వీధి దీపాలను ఓకాంట్రాక్టర్‌కు అప్పగించడం జరిగింది వాటిగడువు పూర్తికాకముందే వెలుగులు రాకపోవడంతో పంచాయితీరాజ్ శాఖ అధికారులు రాజేష్,రూపావతి గ్రామంలోని వీధిదీపాలను పరిశీలించి వెలుగు రానివాటి స్థానంలో కొత్తవి ఏర్పాటు చేయడంకోసం ప్రయత్నం చేయడం జరుగుతదని తెలిపారు కార్యక్రమంలో జక్కుల మౌనికసంపత్‌యాదవ్,ఉపసర్పంచ్ దయాకర్,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

**ప్రజాపక్షం/వరంగల్ క్రైమ్ :** వరంగల్ కమిషనరేట్ ఆదేశాల మేరకు ఎరైవ్ అలీవ్ కార్యక్రమంలో భాగంగా ఎక్కడైతే యాక్సిడెంట్లు ఎక్కువగా జరుగుతాయో ఆ ఏరియాని బ్లాక్ స్పాట్ గా గుర్తించి అదే ఏరియాలో ఇదివరకు యాక్సిడెంట్ అయిన బాధితులతో వారు చేసిన తప్పులను, వారి ఆవేదనను స్వయంగా వారితోనే చెప్పించి ప్రజలకి అవగాహన కల్పించడం జరిగిందని హనుమకొండ సీఐ మచ్చ శివకుమార్ తెలిపారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ప్రజలు తప్పనిసరిగా హెల్మెట్ సీట్ బెల్ట్ ధరించాలని ఎవరు కూడా డ్రంక్ అండ్ డ్రైవ్ చేయకూడదని, అందరు ట్రాఫిక్ రూల్స్ ని పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సై సతీష్, సదానందం బ్లూ కోర్ట్ సిబ్బంది పాల్గొన్నారు.

## జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలల్లో అవగాహన కార్యక్రమం

**ప్రజాపక్షం/జనగామటౌన్:** జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా పట్టణంలో రవాణాశాఖ అధికారుల ఆధ్వర్యంలో హెవీ వెహికిల్స్ డ్రైవర్లకు రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమం నిర్వహించారు.అనంతరం ఏఎమ్వీఐ మహేష్‌గౌడ్ మాట్లాడుతూ పరిమితికి మించి బరువులు రవాణా చేయకూడదని, మద్యం సేవించి వాహనాలు నడపరాదన్నారు. రోడ్డు భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రవాణాశాఖ సిబ్బంది, డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఆంబులెన్స్‌లో ప్రసవం తల్లీబిడ్డ క్షేమం

**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** ఆసుపత్రికి వెళ్లేలోపే గర్భిణికి పురిటి నొప్పులు ఎక్కువవడంతో 108 సిబ్బంది వాహనంలోనే సురక్షితంగా ప్రసవం చేశారు. నాగిరెడ్డిపల్లికి చెందిన రసూల్బి మగబిడ్డకు జన్మనివ్వగా ఈఎంటీ రాజు, పైలట్ రఘు సమయస్ఫూర్తిని చాటారు. ప్రస్తుతం తల్లిబిడ్డ క్షేమంగా ఉన్నారని వారిని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు సిబ్బంది తెలిపారు. ఆపద సమయంలో ప్రాణాలకు అడ్డుపడి సురక్షితంగా ప్రసవం చేసిన 108 సిబ్బందిని గ్రామస్థులు, కుటుంబ సభ్యులు మనస్ఫూర్తిగా అభినందించారు.

## హనుమకొండ పెద్దమ్మ గడ్డలో స్మశానవాటికను రక్షించాలి

**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** హనుమకొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఆర్డీవోకు సోమవారం సిపిఎం హనుమకొండ జిల్లా కార్యదర్శి జి.ప్రభాకర్ రెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు గొడుగు వెంకట్ కలిసి పెద్దమ్మగడ్డలోని స్మశానవాటికను రక్షించాలని వినతి పత్రాన్ని అందచేశారు.అనంతరం సిపిఎం జిల్లా కార్యదర్శి జి.ప్రభాకార్ రెడ్డి మాట్లాడుతూ హనుమకొండలోని 4వ డివిజన్ పరిధిలోని పెద్దమ్మగడ్డ దళితుల శ్మశానవాటిక పెద్దమ్మ గడ్డ శివారు ఎస్సారెస్పీ కెనాల్‌కు ఆనుకుని సర్వే నెంబర్లు 45, 48, 698, 700లలోని సుమారు 7 ఎకరాల స్థలం ఉంది. 80 ఏళ్ల క్రితం ఆయా సర్వే నెంబర్లలోని స్థల యజమానులు స్థానిక పెద్దమ్మగడ్డకు చెందిన దళితులకు శ్మశానవాటికి కోసం పట్టా రాసిచ్చారన్నారు. అప్పటి నుంచి పెద్దమ్మగడ్డకు చెందిన దళితులు ఎవరు మరణించినా అదే స్థలంలో అంత్యక్రి యలు చేస్తున్నారన్నారు. గత 10 సంవత్సరాల క్రితం నుంచి కొందరు అప్పటి ప్రజా ప్రతినిధి అండతో కబ్జా చేసేందుకు ప్రయత్నాలు చేయగా అడ్డుకున్న స్థానికులపై కేసులు పెట్టారు. ఇప్పటికీ ఆ కేసుల్లో కోర్టు చుట్టూ తిరుగుతున్నారు. ఈ విషయం పై గత, ప్రస్తుత ఎమ్మెల్యేలు, రెవెన్యూ, మున్సిపల్ అధికారులకు స్థానికులు వినతిపత్రాలు అందచేసారు. అయినప్పటికీ శ్మశాన వాటికలో కొంత స్థలం తమదేనంటూ జేసీబీలతో ప్రహరీని, సమాధులను కూల్చివేస్తున్నారు. కావున పరిశీలించి, గత 80 ఏళ్ల క్రితం పెద్దమ్మగడ్డ స్థానిక దళితులకు కేటాయించిన స్మశానవాటికను స్థానిక ప్రజల సమక్షంలో విచారణ చేసి, స్మశానవాటికకు హద్దులు, ప్రహరిగోడ నిర్మించాలని ప్రభాకర్ రెడ్డి కోరారు. సమస్యను పరిశీలించి, తగు విదంగా పరిష్కారిస్తానని ఆర్డీఓ హామీ ఇచ్చారు.

## కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడిగా భూక్య రాజశేఖర్

**ప్రజాపక్షం/తరిగొప్పుల:** గ్రామస్థాయిలో కాంగ్రెస్ పార్టీనిమరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో తరిగొప్పుల మండలంలోని కొత్త తండా గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా భూక్య రాజశేఖర్‌ను ఏకగ్రీవంగా నియమించినట్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వగలబోయిన యాదగిరి తెలిపారు. కాంగ్రెస్‌పార్టీ జనగామ నియోజకవర్గ ఇంచార్జీ కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఈ నియామకం చేపట్టినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువతే పార్టీకి వెన్నెముక అని, యువతతోనే కాంగ్రెస్ మరింత బలపడుతుందన్నారు. అందుకే నియోజకవర్గమంతటా యువతను ప్రోత్సాహిస్తు భాద్యతలు అప్పగిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అర్జుల మధుసూదన్ రెడ్డి, బృంగి శివకుమార్, కత్తుల కొమురయ్య, పల్చని రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## హైరిస్క్ ప్రెగ్నెన్సీపై ఆరోగ్య కార్యకర్తలకు అవగాహన




**ప్రజాపక్షం/వరంగల్ :** హై రిస్క్ ప్రెగ్నెన్సీపై ఆరోగ్య కార్యకర్తలకు తెలంగాణ రాష్ట్ర ఆర్మాన్ టీం ద్వారా శిక్షణ ఇవ్వడం జరుగుతుందని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. సాంబశివరావు అన్నారు. సోమవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం సమావేశం మందిరం లో ఏర్పాటచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ హైరిస్క్ ప్రెగ్నెన్సీకి సంబంధించిన లక్షణాలు అధిక రక్తపోటు, మధుమేహం, గర్భాశయ సమస్యలు, బహుళ శిశువుల జననము, గతంలో ప్రెగ్నెన్సీ సమయంలో జరిగిన సమస్యలు, గర్భాశయ స్రావము, తీవ్రమైన తలనొప్పి, ప్రీ ఎక్లాంసియా, తీవ్రమైన కడుపు నొప్పి, గర్భంలో శిశువు కదలికలు తగ్గడం మొదలగు అంశాలు ఉంటాయన్నారు. అలాంటి వారిని త్వరగా గుర్తించి వారి జీవనశైలిలో మార్పు తీసుకురావాలని, ప్రత్యేక ఆరోగ్య సంరక్షణ పద్ధతులను తెలియజేయాలని, వైద్య నిపుణుల సహాయంతో లేదా నియోనాటలజిస్టులవంటి నిపుణుల నుండి సేవలు పొందాలని, సరియైన మందులు తీసుకోవాలని, పిండ సంరక్షణ పద్ధతులు పాటించాలన్నారు. సాధారణంగా గ్రామీణ ప్రాంతాల్లో అయినా పట్టణ ప్రాంతాల్లో అయినా స్త్రీలు రక్తహీనతతో బాధపడుతున్నారని, అందులో ప్రధానంగా గర్భవతుల్లో అధిక మోతాదులో రక్తహీనత ఉండటం వల్ల సమస్యలు పెరుగుతున్నాయని తెలిపారు. వాటిని నివారించడానికి వైద్య ఆరోగ్యశాఖ సిబ్బందికి సరియైన శిక్షణ ఇచ్చి గర్భవతులకు అందించవలసిన సేవలపై, తెలుసుకోవలసిన అంశాలపై అవగాహన కల్పించడం జరిగినదని తెలిపారు. మాతా శిశు సంరక్షణ అధికారిని డాక్టర్ ప్రసన్నలక్ష్మి మాట్లాడుతూ మాతృ మరణాలు, శిశు మరణాలు జరగకుండా గర్భవతి అయిన వెంటనే వారికి సరైన సలహాలు, పరీక్షలు, చికిత్సలు అందించి వారిని సాధారణ ప్రసవం అయ్యేలా ప్రోత్సహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మాస్ మీడియా అధికారి అనిల్ కుమార్, పబ్లిక్ హెల్త్ నర్స్ మనోజ్, నాగరాజు, ఆరోగ్య కార్యకర్తలు, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

## భూకబ్జాదారుల నుండి కాపాడాలని నిరుపేదల వేడుకోలు



**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:** అసలే నిరుపేదలు...కష్టపడి రూపాయి రూపాయి పోగుచేసి ఇంటి క ఓసం ఎనుమాముల గ్రామంలో సర్వే నెంబర్ 156బి/1లో భూమి కొనుకున్నారు. రాత్రికి రాత్రి భూకబ్జాదారులు తమ స్థలాన్ని రాజకీయ అండదండలతో ఆక్రమించుకొని తమను భయబ్రాంతులకు గురి చేస్తున్నారని బాధితులు సాంబయ్య వినోద ఆవేదన వ్యక్తం చేశారు. ఇందుకు బాధితుల కథనం ప్రకారం గ్రేటర్ వరంగల్ పరిధిలోని ఎనుమాముల గ్రామ పరిధిలోని 156బి/1 సర్వే నెంబర్‌లోని ఎకరం 32 గుంటల భూమిని 30 ప్లాట్లుగా బాధితులు కొనుక్కుని ఇంటి నిర్మాణం చేసి నివాసం ఉంటున్నారు. కొందరు భూకబ్జాదారులు తమ ఇండ్లను కూల్చి భూమి ఆక్రమించుకొని భయబ్రాంతులకు గురి చేస్తూ ఇబ్బందులు పెడుతున్నారని తెలుపుతూ సోమవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బాధితులు పల్లం రాజు, చందా కుమారస్వామి, యుగంధర్, సదయ్య, రమాదేవి, రఘుపతి, కళ్యాణి, రఘు, రాములు, సాంబయ్యలు మాట్లాడుతూ అక్రమంగా తమ భూమిని ఆక్రమించుకున్న భూకబ్జాదారుల నుండి న్యాయం జరిగేలా ప్రభుత్వం పెద్దలు, అధికారులు సహాయ సహకారాలు అందించాలని వారు వేడుకున్నారు.

## చిన్నారులకు అండగా నిలిచిన ఎస్ఐ మహేందర్



**ప్రజాపక్షం/నెక్కొండ:** నెక్కొండ మండలం పెద్ద కొరుపోలు గ్రామానికి చెందిన తక్కళ్ళపల్లి ఏలియా, అతని భార్య మమత కొద్ది రోజుల వ్యవధిలోనే మృతి చెందడంతో వారి చిన్నారులు జెస్సి, నూతన శ్రీ అనాధలుగా మిగిలిపోయారు. ఈ విషాధ ఘటన గ్రామాన్ని కుదిపేయగా, మృతుల దహన సంస్కారాలను అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంలో ఎస్ఐ మహేందర్ మనవతా హృదయంతో స్పందించి చిన్నారులకు అండగా ఉంటానని, తన స్వంత ఖర్చులతో వారికి గృహ నిర్మిస్తానని మాటిచ్చారు. ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటు సోమవారం గ్రామంలో చిన్నారుల గృహ నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. ఈ విషయం తెలుసుకున్న వరంగల్ జిల్లా పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్, ఎస్ఐ మహేందర్ సేవలను తన అధికారిక ఎక్స్(ట్విట్టర్) ఖాతా ద్వారా ప్రశంసించారు. విధి నిర్వహణకే కాకుండా సమాజ బాధ్యతను గుర్తించి ముందుకు వచ్చిన మహేందర్ చర్యలు ప్రశంసనీయమని పేర్కొన్నారు. పోలీస్ కంటే కేవలం చట్ట పరిరక్షణ మాత్రమే కాదని, అవసరంలో ఉన్నవారికి అండగా నిలిచే మానవతా ముఖచిత్రమని మహేందర్ మరోసారి నిరూపించారు. నూతన గృహ భూమి పూజ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ మండల అధ్యక్షులు గై లక్ష్మ న్, పోలీస్ సిబ్బంది, చిన్నారుల కుటుంబ సభ్యులు తాతయ్య, నానమ్మలు, తదితరులు పాల్గొన్నారు.

## నర్సంపేట మున్సిపాలిటీ ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి

**ప్రజాపక్షం/నర్సంపేట:** నర్సంపేట మున్సిపాలిటీ ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని, మున్సిపాలిటీ పైన కాషాయ జెండా ఎగిరే విధంగా కృషి చేయాలని బిజెపి జిల్లా నాయకులు డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి అన్నారు. నర్సంపేట నియోజకవర్గ కార్యాలయంలో నర్సంపేట పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన మున్సిపాలిటీ ఎన్నికల సన్నాహక సమావేశం సోమవారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లడుతూ నర్సంపేట మున్సిపాలిటీ ఎన్నికలలో 30 వార్డులలో అభ్యర్థులుగా నిలబడి మున్సిపాలిటీ పైన కాషాయ జెండా ఎగిరే విధంగా కష్టపడాలని, బిఆర్ఎస్, కాంగ్రెస్ అవినీతి పాలనను ఎండగడుతూ ప్రజల్లోకి వెళ్లాలన్నారు. అవినీతి పరమైన బిఆర్ఎస్, దౌర్జన్యపరమైన కాంగ్రెస్ పాలనను, 420 హామీలను చూసి ప్రజలు విసుకు చెందారని ప్రజలందరూ కూడా బిజెపికి ఓటు వేసి గెలిపించడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. పోటీ చేసే అభ్యర్థులు అందరు కూడా బూత్ పటిష్టంగా చేసుకొని గడప గడపకు మోడీ చేసేటటువంటి అభివృద్ధి కార్యక్రమాలను, పథకాలను తీసుకెళ్లాలని దిశ నిర్దేశం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ వడ్డేపల్లి నరసింహారాములు, జిల్లా ఉపాధ్యక్షులు రేసు శ్రీనివాస్ , సీనియర్ నాయకులు కూనమళ్ల పృథ్వి రాజ్ , జూలూరి మనీష్ గౌడ్ , శీలం సత్యనారాయణ, బాల్నే జగన్, జిల్లా కౌన్సిల్ మెంబర్ పొదిళ్ల రామచందర్, నర్సంపేట పట్టణ ప్రధాన కార్యదర్శి సూత్రపు సరిత, పట్టణ నాయకులు అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుంటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి

**ప్రజాపక్షం/ధర్మ సాగర్ :** ధర్మసాగర్ మండల కేంద్రానికి చెందిన దున్నపోతుల మొండయ్య మరణించగా వారి పార్థివా దేహానికి మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గారి వెంట స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## భద్రకాళీ ఆలయంలో గుప్తా నవరాత్రులు కార్యక్రమం

**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:** తెలంగాణ ప్రసిద్ధి పుణ్యక్షేత్రం భద్రకాళి అమ్మవారి గుప్తా నవరాత్రులు మహోన్నత కార్యక్రమాన్ని ఆలయ ఈవో రామల సునీత ఆదేశానుసారం భద్రకాళి ప్రధాన అర్చకులు శేషయ్య ఆధ్వర్యంలో అర్చకులు నరసింహాచార్యులు ఈ రోజు ఉదయం 4 గంటలకు భద్రకాళి అమ్మవారికి అభిషేక పూజ పూష్పార్చన కార్యక్రమాలు నిర్వహించిన భద్రకాళి ట్రస్టు బోర్డు సభ్యులు గాదె శ్రవణ్ కుమార్ రెడ్డి, మోత్కూరి మయూరి రామేశ్వర్, ఓరుగంటి పూర్ణచందర్, తూర్పునూరి వీరన్న, పాలడుగుల ఆంజనేయులు, అనంతుల శ్రీనివాస్, భారతి వెంకటేశ్వర్లు పాల్గొని అమ్మవారి గొప్ప నవరాత్రుల ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

## నర్సంపేట టౌన్ సిఐగా బాధ్యతలు స్వీకరించిన శ్రీనివాస్

**ప్రజాపక్షం/నర్సంపేట :** నర్సంపేట పట్టణ సర్కిల్ ఇన్స్‌ఫెక్టర్‌గా ఎం. శ్రీనివాస్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో పని చేసి టౌన్ సిఐ ఎల్.రఘుపతి ఇటీవల బదిలీపై వరంగల్‌కు వెళ్లారు. ఆస్థానంలో వరంగల్‌లో విధులు నిర్వహించిన సీఐ శ్రీనివాస్ బాధ్యతలు స్వీకరించారు. అనంతరం నర్సంపేట ఎస్సైలు రవికుమార్, గూడ అరుణ్, స్వాతిలు పూలబొకెను అందించారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

**ప్రజాపక్షం/గీసుకొండ:** మండలంలోని మరియపురం, గంగదేవిపల్లి గ్రామాల్లో ఇటీవల వివిధ కారణాలతో మృతిచెందిన రగుసాల మల్లయ్య, పెంతల కొమురయ్య, గూడ సంతోష్‌కుమార్ కుటుంబాలను పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా చల్లా మృతుల చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం వారి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా చల్లా ధర్మారెడ్డి మాట్లాడుత.. పార్టీ కోసం నిరంతరం పనిచేసిన కార్యకర్తల కుటుంబాలకు బీఆర్ఎస్ ఎల్లపుడు అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 26, 27 తేదీలలో జాతీయ సదస్సు

**ప్రజాపక్షం/కేయూ క్యాంపస్ :** వికసిత్ భారత్ లక్ష్యాలు,సుస్థిరాభివృద్ధి అనే అంశంపై కాకతీయ విశ్వవిద్యాలయంలో రెండు రోజుల జాతీయ సదస్సు నిర్వహణ కోసం శనివారం అర్థశాస్త్ర విభాగంలో డీన్ సోషల్ సైన్స్ అండ్ ఆర్ట్స్ ఆచార్య బి సురేశ్ లాల్ అధ్యక్షతన సన్నాహక కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సోషల్ సైన్స్, ఆర్ట్స్ శాఖల అధిపతులు మాట్లాడుతూ గోల్డెన్ జూబ్లీలో భాగంగా కాకతీయ విశ్వవిద్యాలయ చరిత్ర తిరిగ రాసేందుకు విద్యార్థులు, పరిశోధక విద్యార్థులు, అధ్యాపకులు సదస్సులో భాగస్వామ్యం కావాలని కోరారు.

ఇప్పటి వరకు సదస్సు కోసం దాదాపు 50 అబ్ స్ట్రాక్ట్ పేపర్లు వచ్చినాయని, ఈ సందర్భంగా అబ్ స్ట్రాక్ట్ పేపర్ పంపడం కోసం ఈనెల 27 వరకు పెంచిన జాతీయ సదస్సుకు సంబంధించిన బ్రోచర్ విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల అధిపతులు డాక్టర్ ఆర్ మేఘన, డాక్టర్ బి రాధికా రాణి, డాక్టర్ ఎం స్వర్ణలత,డాక్టర్ సంగని మల్లేశ్వర్, డాక్టర్ ఆకుతోట శ్రీనివాస్, డాక్టర్ సంకినేని వెంకటయ్య, డాక్టర్ టి రాజ్ కుమార్, డాక్టర్ ఎం లింగయ్య, డాక్టర్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## తహసీల్దార్‌గా బాధ్యతల స్వీకరణ



**ప్రజాపక్షం/బచ్చన్నపేట :** మండల నూతన తహసిల్దార్‌గా ఇంద్రపల్లి హుస్సేన్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ పనిచేసిన తహసిల్దార్ రామానుజచారి నర్మెట మండలానికి బదిలీ కావడంతో జనగామలో పనిచేస్తున్న హుస్సేన్ బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యాలయానికి వచ్చే సామాన్య ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటానని, పెండింగ్‌లో ఉన్న రెవెన్యూ పనులను పరిష్కరిస్తానన్నారు. అనంతరం ప్రజాప్రతినిధులు, నాయకులు, రెవెన్యూ సిబ్బంది ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల రెవె న్యూ కార్యాలయ సిబ్బంది, పలు గ్రామాల ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## ఎస్‌ఎఫ్‌ఐ క్యాలెండర్ ఆవిష్కరణ



**ప్రజాపక్షం/జనగామటౌన్ :** ఎస్‌ఎఫ్‌ఐ నూతన క్యాలెండర్‌ను ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పల్లా మాట్లాడుతూ రాష్ట్రంలో, జిల్లాలో ఉన్న విద్యార్థులకు న్యాయం జరిగే విధంగా సమస్యల పరిష్కారానికి ఎస్‌ఎఫ్‌ఐ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పొదల లవకుమార్, సుమ, జిల్లా ఉపాధ్యక్షులు రమేష్, యాకన్న, సాయిచరణ్, సాత్విక్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణీలకు ప్రొటీన్ పౌడర్ పంపిణీ

**ప్రజాపక్షం, తొర్రూరు :** ప్రతీ ఒక్కరూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని తొర్రూరు ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ సుగుణాకర్‌రాజు తెలిపారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో సోమవారం 45మంది గర్భిణీలకు ప్రొటీన్ పౌడర్, మల్టీ విటమిన్ సిరప్‌లు, 150మంది రోగులకు అల్పాహారం అందజేశారు. లయన్స్ క్లబ్ అధ్యక్షుడు డాక్టర్ రామనర్సయ్యతో కలిసి డాక్టర్ సుగుణాకర్ రాజు మాట్లాడుతూ, ప్రతీ ఒక్కరూ తప్పనిసరిగా వ్యాయామం చేసుకోవాలని, సమయానికి నిద్రపోయే విధంగా చూసుకోవాలన్నారు. గర్భిణీ స్త్రీలు పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సెక్రటరీ ముడుపు రవీందర్‌రెడ్డి, క్లబ్ ట్రెజరర్ వజినపల్లి శ్రీనివాస్, క్లబ్ జాయింట్ సెక్రటరీ బోనగిరి శంకర్, మెడికల్ ఆఫీసర్లు డాక్టర్లు నందన దేవి, డాక్టర్ మీరాజ్, డాక్టర్ మానస, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మహిళల ఆర్థిక, సామాజిక అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

### పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి



**ప్రజాపక్షం, తొర్రూరు :** మహిళల ఆర్థిక, సామాజిక అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి అన్నారు. పట్టణ కేంద్రంలోని అన్నారం రోడ్డులోని బీఆర్ ఫంక్షన్ హాల్‌లో తెలంగాణ ప్రభుత్వం పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ మెప్మా, తొర్రూరు పురపాలక సంఘం ఆధ్వర్యంలో ఇందిరా మహిళా శక్తి సంబరాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన స్వయం సహాయక సంఘాలకు వడ్డీలేని రుణాల సబ్సిడీ పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి పాల్గొని మాట్లాడుతూ మహిళల ఆర్థిక సాధికారతే తెలంగాణ ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని అన్నారు. స్వయం సహాయక సంఘాల ద్వారా మహిళలు స్వయం ఉపాధి సాధించి కుటుంబాల అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడానికి ప్రభుత్వం వడ్డీ లేని రుణాలు, సబ్సిడీలు అందిస్తూ వారి జీవితాలకు భరోసా కల్పిస్తుందన్నారు. తొర్రూరు పట్టణానికి చెందిన 114 స్వయం సహాయక సంఘాలకు రూ.22,30,982 విలువైన వడ్డీలేని రుణాల చెక్కులను ఎమ్మెల్యే యశస్విని రెడ్డి లబ్ధిదారులైన మహిళలకు అందజేశారు. ఈ రుణాలతో మహిళలు చిన్న వ్యాపారాలు, ఉపాధి కార్యక్రమాలు ప్రారంభించి ఆర్థికంగా ఎదగాలని సూచించారు. మహిళలు సంఘటితంగా పని చేస్తే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. స్వయం సహాయక సంఘాలు సామాజిక మార్పుకు శక్తివంతమైన వేదికలని అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా డీఆర్‌డీఏ, మున్సిపల్ కమిషనర్, తహసిల్దార్, ఎంపిడిఒ, మెప్మా అధికారులు, తొర్రూరు పురపాలక సంఘం ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, స్వయం సహాయక సంఘాల మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసీలను విస్మరించిన సిఎం రేవంత్

### ఆదివాసీలపై చిత్తశుద్ధి కనపర్చకపోతే రానున్న రోజుల్లో గుణపాఠం చెబుతాం

### తుడుం దెబ్బ రాష్ట్ర కో కన్వీనర్ రవి




**ప్రజాపక్షం, గూడూరు :** మేడారంలో సిఎం రేవంత్‌రెడ్డి కేబినెట్ సమావేశంలో ఆదివాసీలకు గొప్పగా వరాల జల్లు అనే కథనాలు చూసి ఎంతో ఆశించామని అయితే ఇది కేవలం రేవంత్‌రెడ్డి తన మంత్రి వర్గానికి స్పెషల్ విఐపి పాసుల జారీ కార్యక్రమమని తుడుం దెబ్బ రాష్ట్ర కో కన్వీనర్ ఆగబోయిన రవి తీవ్రంగా విమర్శించారు. సోమవారం మహబూబాబాద్ జిల్లా గూడూరు మండల కేంద్రంలో మేడారంలో సిఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన కేబినెట్ సమావేశంపై మీడియా సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలోని ఆదివాసీల అభివృద్ధికి సిఎం రేవంత్‌రెడ్డికి ఏ మాత్రం చిత్తశుద్ధి లేదని ఒక కేబినేట్ సమావేశంతో తేలిపోయిందన్నారు. ముఖ్యమంత్రి గత మూడు రోజులుగా ఆదివాసీల ప్రాంతాలైన ఆదిలాబాద్, ఖమ్మం, ములుగు జిల్లాలో పర్యటన చేసి ఆదివాసీల అభివృద్ధి పట్ల ఏ విధానాలను అవలంభించబోతున్నాము, ఆదివాసీల సంక్షేమం కోసం పని చేసే కార్యాలయాలకు నిధులు మంజూరుతో పాటు వాటి పనితీరులో మెరుగుపర్చేందుకు ఆయా కార్యాలయాల ద్వారా పలు సంక్షేమ పథకాలతో మీ కోసం ఈ విధానాలను ప్రవేశపెడుతున్నామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎక్కడా చెప్పిన దాఖలాలు లేవన్నారు. ఈ నెల 18,19 తేదీల్లో ఆదివాసీ పోరాట వీరవనితలు సమ్మక్క సారలమ్మ యుద్ధ భూమిలో సిఎం పర్యటన చేసి ఆదివాసీలను ఏమి ఉద్ధరించలేదని అన్నారు. గతంలో మంత్రి సీతక్క ఆదివాసీ బిడ్డని, తనను గెలిపిస్తే ఆదివాసీల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చి ఏ ఒక్కటి పరిష్కరించలేదన్నారు. కీలక మంత్రి పదవిలో కొనసాగుతున్నప్పటికీ అభివృద్ధి పట్ల రెండేళ్ల ప్రభుత్వంలో ఎలాంటి హామీలు ఇచ్చిన దాఖలాలు లేవన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఇకనైనా ఆదివాసీల పట్ల చిత్తశుద్ధి కనబర్చకుంటే రానున్న రోజుల్లో ఆదివాసీలు తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. ఈ సమావేశంలో అల్లెం జంపయ్య, సిద్దబోయిన సంజీవ్, ఈక విజయ్‌కుమార్, బూర్క పవన్, తదితరులు పాల్గొన్నారు.

# ఆకాంక్షల పాలన బిఆర్‌ఎస్‌ది.. రాక్షస పాలన కాంగ్రెస్‌ది

### మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్



**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** ఆకాంక్షల పాలన బిఆర్‌ఎస్‌ది, రాక్షస పాలన కాంగ్రెస్‌ది అని ప్రభుత్వ మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. సోమవారం మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి, రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు, నాయకులు నరెడ్ల శ్రీధర్, పులి రజినీకాంత్, కొడకండ్ల సదాంత్, రమేష్‌తో కలిసి హనుమకొండలోని వరంగల్ పోలీస్ కమిషనరేట్‌కు సోమవారం సాయంత్రం వెళ్లి కమిషనర్ సన్ ప్రీత్ సింగ్‌ను కలిశారు. ఈ సందర్భంగా సిపిఐ వంద సంవత్సరాల బహిరంగ సభలో సిఎం రేవంత్ రెడ్డి బిఆర్‌ఎస్ పార్టీపై చేసిన వ్యాఖ్యలపై కేసు నమోదు చేయాలని ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ సిఎం రేవంత్ రెడ్డి ఆదివారం రోజున ఖమ్మంలో జరిగిన సిపిఐ బహిరంగ సభలో బిఆర్‌ఎస్ పార్టీ దిమ్మెలు కూల్చాలని అనడాన్ని యావత్ తెలంగాణ ప్రజలు వ్యతిరేకిస్తున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం బిఆర్‌ఎస్ పార్టీ 14 సంవత్సరాలు అలుపెరుగని ఉద్యమం, పోరాటం చేసిందని గుర్తు చేశారు. తొమ్మిదిన్నర సంవత్సరాలల్లో బంగారు తెలంగాణగా తీర్చిదిద్దిన పార్టీ బిఆర్‌ఎస్ పార్టీ అని గుర్తు చేశారు. తెలంగాణను అభివృద్ధి చేసిన బిఆర్‌ఎస్ పార్టీ మీద రేవంత్ రెడ్డి కక్ష పెంచుకున్నాడని విమర్శించారు. 60 ఏళ్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చడానికి తెలంగాణ ప్రజలను ఏకం చేసి ఘనత కెసిఆర్, బిఆర్‌ఎస్ పార్టీకి దక్కుతుందని తెలిపారు. ఆకాంక్షల పాలన బిఆర్‌ఎస్‌ది అని, రాక్షస పాలన కాంగ్రెస్ ది అని విమర్శించారు. తెలంగాణలో ఏ ఒక్క దిమ్మె కూలిన మహిమ గల మహబూబాబాద్ రాళ్లతో కాంగ్రెస్ నాయకులకు తెలంగాణ ప్రజలు బుద్ధి చెబుతారని అన్నారు. ప్రజలను డైవర్ట్ చేయడం మాని కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు.

## యువతకు సన్మానం



**ప్రజాపక్షం/దేవరుప్పుల :** ప్రభుత్వ ఉద్యోగాలు సాధించి గ్రామానికి గర్వ కారణంగా నిలిచిన యువతను దేవరుప్పుల మండలంలోని కోలుకొండ గ్రామంలో ఘనంగా సన్మానించారు. కోలుకొండ గ్రామానికి చెందిన మాచర్ల రాజు, సూర కృష్ణ, భాష్యంపెల్లి మహేష్‌లు వివిధ కేటగిరిలలో ప్రభుత్వ ఉద్యోగాలు సాధించడంతో గ్రామ సర్పంచ్ కోతి స్రవంతి ప్రవీణ్ వార్డు సభ్యులతో కలిసి గ్రామపంచాయతీ ఆవరణలో వారిని శాలువాలతో సన్మానించారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ గ్రామానికి మంచి పేరు తీసుకొచ్చేలా భవిష్యత్‌లో సేవలందించాలని ఆకాంక్షించారు. గ్రామస్థులు, యువకులు, వారిని అభినందించారు.ఈ కార్యక్రమంలో నాయకులు, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పశువులకు నట్టల మందు పంపిణీ



**ప్రజాపక్షం/గూడూరు :** గ్రామంలో నిర్వహిస్తున్న పశు వైద్య శిబిరాలను గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మండలంలోని కొమ్ములవంచ గ్రామ సర్పంచ్ భూక్య మంగీలాల్ అన్నారు. సోమవారం గూడూరు మండలం కొమ్ములవంచ గ్రామంలో జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ, పశుసంవర్ధక శాఖల ఆధ్వర్యంలో ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం నిర్వహించారు. ఈ శిబిరానికి హాజరైన స్థానిక పశు వైద్యాధికారి డా.యం.రాము మాట్లాడుతూ దూడలకు ప్రతినెలకు ఒకసారి నట్టల మందు 6 నెలల వయస్సు వచ్చే వరకు క్రమం తప్పకుండా త్రాగించాలని సూచించారు. పశు గణాభివృద్ధి సంస్థ సూపర్‌వైజర్ ఎం.డి జహంగీర్ మాట్లాడుతూ కేవలం ఆడ దూడలు పుట్టే సెక్స్ సార్టెడ్ సెమెన్ అందుబాటులో ఉందని, దీనిని రైతులు వినియోగించుకోవాలని తెలిపారు. ఈ వైద్య శిబిరానికి 62 పశువులు రాగా 22 ఎదకు రాని పశువులకు చికిత్సలు, 25 దూడలకు నట్టల నివారణ, ఖనిజ లవణాల మందులు, 2 గర్భకోశ వ్యాధులు, 6 చూడి నిర్ధారణ, 7 పశువులకు సాధారణ చికిత్సలు జరిపి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ శిబిరంలో గోపాలమిత్రులు సురేష్, ఆవుల వెంకన్న, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల్లో బిఎస్పి పోరుకు సిద్ధం

### జిల్లా అధ్యక్షుడు సదానంద మురారి

**ప్రజాపక్షం/భూపాలపల్లి :** భూపాలపల్లి మున్సిపాలిటీ ఎన్నికలల్లో బహుజన్ సమాజ్ పార్టీ అభ్యర్థులను అన్ని వార్డుల్లో పోటీలో ఉంచుతామని బిఎస్పి జిల్లా అధ్యక్షుడు సదానంద మురారి స్పష్టం చేశారు. సోమవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలో బిఎస్పి జిల్లా అధ్యక్షుడు సదానంద మురారి అధ్యక్షతన బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా స్థాయి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రానున్న మున్సిపల్ ఎన్నికల్లో భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డుల్లో పోటీ చేయడానికి బహుజన్ సమాజ్ పార్టీ అభ్యర్థులను బరిలో ఉంచబోతోందని, కాంగ్రెస్, బిజెపి, బిఆర్‌ఎస్ పార్టీలు ఎస్సి, ఎస్టి, బిసి ప్రజలను మభ్యపెట్టి మోసగించాయన్నారు. ప్రజలు అన్ని గమనిస్తున్నారని, రానున్న మున్సిపాలిటీ ఎలక్షన్‌లో అగ్రవర్ణ పార్టీలకు బుద్ధి చెప్పే విధంగా ప్రజలు నిర్ణయించుకున్నారని తెలిపారు. బహుజన మైనారిటీ ప్రజలందరూ బహుజన్ సమాజ్ పార్టీని ఆదరించి ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జిలు గూడపాక జలంధర్, కొయ్యడ దామోదర్, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతపై అవగాహన

**ప్రజాపక్షం/ జనగామ :** జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా సోమవారం భారీ వాహనాల డ్రైవర్లకు అవగాహన నిర్వహించారు. రవాణ శాఖ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరగగా అధికారులు మాట్లాడుతూ పరిమితికి మించి బరువులు రవాణా చేయకూడదన్నారు. పరిమితికి మించి సరకులు రవాణా చేస్తే సహించేంది లేదన్నారు. పరిమితికి మించి అధిక లోడుతో వెళ్లకూడదని, స్పీడ్ డ్రైవింగ్ చేయరాదన్నారు. ఈ సందర్భంగా డ్రైవర్ల అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్‌విఐ మహేష్‌గౌడ్‌తో పాటు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మానుకోట మున్సిపల్‌పై బిఆర్ఎస్ జండా ఎగురవేయాలి

**ప్రజాపక్షం/మహబూబాబాద్:**మానుకోట మున్సిపల్‌పై బిఆర్ఎస్ జండా ఎగురవేయాలని, కార్యకర్తలు సైనికుల్లా పనిచేసి పార్టీ అభ్యర్థులను గెలిపించేందుకు కృషి చేయాలని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు మాలోత్ కవిత, మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ పిలుపునిచ్చారు. సోమవారం మాజీ ఎంపి కవిత క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి ఉందని, బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రి కెసిఆర్ నేతృత్వంలో జరిగిన అబివృద్ధి నేటి కాంగ్రెస్ ప్రభుత్వంలో లేదని, దీన్ని ప్రజల్లోకి తీసుకు వెళ్ళి బిఆర్ఎస్ చేసిన ప్రజా కార్యక్రమాలను ప్రచారం చేసి బిఆర్ఎస్ గెలుపుకు కృషి చేయాలని, నాయకులు, కార్యకర్తలు గ్రూపులు ప్రక్కన పెట్టి గెలుపే లక్ష్యంగా పనిచేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పరకాల శ్రీనివాస్ రెడ్డి, కెఎస్ఎన్ రెడ్డి, గద్దె రవి, ముత్యం వెంకన్న గౌడు, యాళ్ల మురళీధర్ రెడ్డి, నాయని రంజిత్, ఆవుల వెంకన్న, సుధగాని మురళి, చిట్యాల జనార్ధన్, ఎండి ఫరీద్, డౌలాగర్ శంకర్, కర్పూరపు గోపి, తదితరులు పాల్గొన్నారు.

## కెజిబివి ఎస్ఓలు, కేర్ వృత్తిపరమైన నైపుణ్యాలు బలోపేతం చేయాలి



**ప్రజాపక్షం/మహబూబాబాద్:**బాలికలకు నాణ్యమైన విద్యా లక్ష్యంగా కెజిబివి స్పెషల్ ఆఫీసర్లు, బాలికల హాస్టల్ కేర్ శిక్షణజాతీయ విద్యా ప్రణాళిక పరిపాలన సంస్థ(ఎన్ఐఇపిఏ) సహకారంతో మహబూబాబాద్ మరియు ములుగు జిల్లాలలోని కేజీబీవీ సిబ్బందిని శక్తివంతం చేయడమే లక్ష్యంగా "ట్రైనింగ్ ప్రోగ్రామ్ ఫర్ ఎంపవరింగ్ కేజీబీవీ వార్డెన్స్" అనే ఐదు రోజుల శిక్షణ కార్యక్రమం జిల్లా విద్యాశాఖ అధికారి రాజేశ్వర్ జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ శిక్షణలో మహబూబాబాద్ జిల్లాలోని 16 కేజీబీవీ వార్డెన్లు, 5 గర్ల్స్ హాస్టల్స్ కేర్ ములుగు జిల్లాలోని 9 కేజీబీవీ వార్డెన్లు మరియు 2 గర్ల్స్ హాస్టల్స్ కేర్ పాల్గొంటున్నారు. ఈ సందర్భంగా డిఇఓ మాట్లాడుతూ మాట్లాడుతూ మహబూబాబాద్, ములుగు జిల్లాల పరిధిలోని అన్ని కేజీబీవీ ప్రత్యేక అధికారులు గర్ల్స్ హాస్టల్ కేర్ ఐదు రోజుల శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ శిక్షణ ద్వారా వార్డెన్లలో అందుబాటులో ఉన్న వనరులను సమర్ధవంతంగా వినియోగించుకునే సామర్థ్యాన్ని పెంపొందించడం, వారి వృత్తిపరమైన నైపుణ్యాలను బలోపేతం చేయడం అంశాలపై శిక్షణ జరుగుతుందన్నారు. అలాగే బాలికలకు నాణ్యమైన విద్య అందించేందుకు అనుకూలమైన వాతావరణాన్ని సృష్టించడం ఈ శిక్షణ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో బి. రజిత, మమత మాస్టర్ ట్రైనర్లుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్, ములుగు జిల్లాలకు చెందిన కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్లు, గర్ల్స్ హాస్టల్ కేర్ ర్రియంగా పాల్గొన్నారు

## తొలి విడత ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ప్రత్యేక చర్యలు



**ప్రజాపక్షం/బెజ్జంకి:**అర్హులైన పేదలందరికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలన్నాదే కాంగ్రెస్ లక్ష్యమని మానకొండూర్ ఎంఎల్ఏ టీపీసీసీ ఎస్సి సెల్ అధ్యక్షులు డా.కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని బండిపల్లి రాజవ్వమల్లేశం,చీలాపూర్ గ్రామంలోని కత్తి కనుకవ్వ బాలయ్యలు నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశ కార్యక్రమాలకు ముఖ్య అథితిగా వారు హజరై స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సంధర్భంగా వారు మాట్లడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 3 లక్షల ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణంలో ఉన్నాయని ఉగా ది నాటికి లక్ష ఇళ్ళలో గృహ ప్రవేశాలు జరిపించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.వచ్చే ఏప్రిల్ నా టికి రోండో విడత ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ప్రారంభమవుతుందని అన్నారు. అర్హులైన ప్రతి పేదవారికి ఇందిరమ్మ ఇల్లు అందించాలనే కాంగ్రెస్ లక్ష్యంగా పని చేస్తుందని అన్నారు.

**నూతన సర్పంచ్‌లకు ఎంఎల్ఏ కవ్వంపల్లి సూచన..**

గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా సర్పంచ్‌లు పని చేయాలని ఎంఎల్ఏ డా.కవ్వంపల్లి సత్యనారాయణ సూచించారు.మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడివో ప్రవీన్ అధ్యక్షతన జరిగిన నూతన సర్పంచ్‌ల సన్మాన కార్యక్రమానికి ముఖ్య అథితిగా వారు హజరై నూతన సర్పంచ్‌లకు శాలువాలు కప్పి సత్కరించారు.ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ రాజకీయాలను పక్కనపెట్టి అభివృద్ధిపై దృష్టి సారించాలని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాను ప్రజలకు అందించేందుకు సర్పంచ్‌లు తోడ్పడాలని కోరారు.అనంతరం 70 మంది లబ్ధిదారులకు మంజూరైన సిఎం సహయనిధి,కళ్యాణ లక్ష్మీ చెక్కులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఒగ్గు దామోదర్,పార్టీ మండలాధ్యక్షులు ముక్కీస రత్నాకర్‌రెడ్డి,ఏఎంసి చైర్మెన్ పులి కృష్ణ,నాయకులు అక్కరపోచయ్య, సంతోష్,తహశీల్దార్ శ్రీకాంత్,ఎంపివో మంజుల, సర్పంచ్‌ల ఫోరం మండలాధ్యక్షులు గూడెల్లి శ్రీకాంత్, ఉపాధ్యక్షులు పులి రమేష్ గౌడ్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు ,ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వేసవిలో తాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలి




**ప్రజాపక్షం/ సంగారెడ్డి :**వేసవిలో తాగునీటి ఎద్దడి లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ,అంగన్వాడి ,పాఠశాలల టాయిలెట్లు తప్పనిసరిగా వాడుకలోకి తీసుకు రావాలని జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య స్పష్టం చేశారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో పంచాయతీ రాజ్ ,మిషన్ భగీరథ, గ్రామీణ నీటి సరఫరా శాఖల అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా కలక్టర్ మాట్లాడుతూ వేసవిలో తాగునీటి ఎద్దడి నివారణకు జిల్లా వ్యాప్తంగా ఫిబ్రవరి 1 నుంచి 20వ తేది వరకు ప్రత్యేక డ్రైవ్ చేపట్టనున్నట్లు కలక్టర్ తెలిపారు. ఈ ప్రత్యేక డ్రైవ్‌లో భాగంగా గ్రామాల వారీగా సర్వే నిర్వహించి పంఫ్ సెట్లు పనిచేస్తున్న బోర్‌వెల్‌ల పూర్తి వివరాలు సేకరించాలని సూచించారు. మైనర్ రిపేర్ల కోసం చెక్ లిస్ట్ తయారు చేసి గుర్తించిన సమస్యలను అక్కడిక్కడే పరిష్కరించాలని ఆదేశించారు. నారాయణఖేడ్ ప్రాంతంలో ముందస్తు సర్వే నిర్వహించి పూర్తి వివరాలతో నివేదిక సమర్పించాలని తెలిపారు. గ్రామాలలో అందుబాటులో ఉన్న అగ్రికల్చర్ బోర్లు ఇతర నీటి వనరులను సమర్థవంతంగా వినియోగించి వేసవిలో తాగునీటి కొరత తలెత్తకుండా ముందస్తు ప్రణాళిక రూపొందించాలని అదికారులకు సూచించారు. సంబందిత శాఖల సంయుక్తంగా జాయింట్ ఇన్స్‌పెక్షన్లు నిర్వహించి సమస్యలు ఉత్పన్నం కాకముందే పరిష్కరించాలని స్పష్టం చేశారు. అదే విధంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి అవసరమైన మంజూరులో వేగంగా అందించాలని ఇందిరమ్మ కమిటీల ద్వారా అర్హులైన లబ్దిదారులను గుర్తించి నిర్మాణ పనులు ప్రారంభించాలన్నారు. ఉపాది హామీ పథకం కింద చేపట్టిన గ్రామ పంచాయతీ భవనాలు ,పాఠశాలలు ,అంగన్వాడీ భవనాలకు సంబందించిన టాయిలెట్ల నిర్మాణం ,కాంపొండ్ వాల్స్ ,మైనర్ రిపేర్ల పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. నిర్మాణం పూర్తియిన టాయిలెట్లను 100 శాతం వాడుకలోకి తీసుకురావాలని అందుకు అవసరమైన నీటి సరఫరా తప్పనిసరిగా కల్పించాలని సూచించారు. ఉపాది హామీ పథకం కింద చెల్లించాల్సిన కూలీ డబ్బులను వెంటనే అందించాలని అన్నారు. అలాగే మహిళా సంఘాల భవనాలకు సంబందించిన పూర్తి వివరాలను వచ్చే శుక్రవారంలోగా సమర్పించాలని అధికారులను ఆదేశించారు. . ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పాండు ,జడ్పీ సీఈఓ ,జిల్లా పంచాయతీ అధికారి జానకి రెడ్డి, పిడి డిఆర్డిఓ జ్యోతి , పంచాయతీరాజ్, ఇంజనీరింగ్ అధికారులు ,మిషన్ భగీరథ, అధికారులు ,మండల పరిషత్ అధికారులు ,హౌసింగ్ ఏఈలు తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నియమాలు పాటించాలి - రోడ్డు ప్రమాదాలు నివారించాలి

**ప్రజాపక్షం/మహబూబాబాద్:**విద్యార్థులు, యువత ట్రాఫిక్ నియమాలు పాటించి రోడ్డు ప్రమాదాలు నివారించాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా.బి.లక్ష్మణ్‌నాయక్ సూచించారు. సోమవారం స్థానిక ఎన్.ఆర్.ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పోలీసు, ట్రాఫిక్ విభాగాలు, ఎన్.ఎస్.ఎస్ యూనిట్ I, II ఆధ్వర్యంలో రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా విద్యార్థినీ విద్యార్థులకు అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా. బి. లక్ష్మణ్ నాయక్ విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ ప్రతిరోజూ రోడ్డు ప్రమాదాలలో అనేక మంది మరణిస్తున్నారని, ఇందులో ఎక్కువ సంఖ్యలో యువత ఉండడం బాధాకరమని,దీనివల్ల అనేక కుటుంబాలు తమ యుక్త వయసుకు వచ్చిన పిల్లలను కోల్పోయి తీవ్ర మనోవేదనకు గురి అవుతున్నారని, దీనికి కారణం వేగంగా, సెల్ ఫోన్ మాట్లాడుతూమరియు మద్యం సేవించి వాహనాలు నడపడం లాంటి ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘించడమేనని అన్నారు. మహబూబాబాద్ టౌన్ సీ ఐ శ్రీ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ జీవితం చాలా విలువైనదని, మనం క్షేమంగా తిరిగి రావాలని ఎదురుచూసే కుటుంబం ఉంటుందని, కాబట్టి యువత బయటికి వచ్చినప్పుడు ట్రాఫిక్ నియమాలు విధిగా పాటించాలని,ఎక్కువ శాతం ప్రమాదాల్లో తలకు గాయాలు కావడం వల్లనే మరణం సంభవిస్తుందని కావున వాహనం నడిపేటప్పుడు హెల్మెట్ ధరించడం తప్పనిసరి అని, కార్లలో ప్రయాణించేవాళ్లు సీటు బెల్టు ధరించడం తప్పనిసరి అని అన్నారు. యువత చెడు అలవాట్ల బారిన పడవద్దని, ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకొని చదువుకోవాలని, విద్యార్థులలో ఎవరికైనా పోలీసు ఉద్యోగాల పట్ల ఆసక్తి కలిగి ఉంటే అట్టి వారికి తాము ఉచితంగా కోచింగ్ ఇస్తామని అన్నారు. అనంతరం మహబూబాబాద్ టౌన్ ఎస్.ఐ షారీఖ్ , ట్రాఫిక్ ఎస్.ఐ అరుణ్ కుమార్ విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. ఈ క్రమంలో కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సి.హెచ్ శ్రీనివాసులు,ఎన్.ఎస్.ఎస్ యూనిట్ I ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్.డి. రాజశేఖర్, యూనిట్ II ప్రోగ్రాం ఆఫీసర్ ఏ .అన్నపూర్ణ(మహిళా సాధికారిక విభాగం) ఐ క్యు ఎసి కోఆర్డినేటర్ జూపూడి అనిల్ కుమార్ అధ్యాపకులు డాక్టర్ మసూద్ అహ్మద్ , డాక్టర్ బి ఎం వినోద్ కుమార్ ,బి శ్రీనివాస్, డాక్టర్ వి సాంబశివరావు, డాక్టర్. బి. హాతిరామ్, డాక్టర్. ఖాసింషా, యం.సుమన్, యం. వీరు, డాక్టర్ కే సుమలత, డాక్టర్ పి ఉపేందర్ ,ఎం. సంతోష్ కుమార్ కే యాకయ్య, ఓ. ఉదయ్ కుమార్ , యన్ నరేష్, డి ఎస్ రామన్న

## రైతుల సమస్యల పరిష్కారానికి సంఘటిత పోరాటమే మార్గం

భారతీయ కిసాన్ సంఘ్




**ప్రజాపక్షం/ కొండాపూర్ :**సంగారెడ్డి బారతీయ కిసాన్ సంఘ్ జిల్లా కార్యాలయంలో జిల్లా స్థాయి సమావేశం సోమవారం జిల్లా అద్యక్షులు నరసింహ రెడ్డి అధ్యక్షతన ఘనంగా జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జాతీయ సేంద్రియ ప్రముఖ్ పాల్గొని మాట్లాడుతూ సంఘ్ సంఘటితంగా ఉన్నప్పుడే తమ సమస్యలకు పరిష్కారం లభిస్తుందని అన్నారు. భారతీయ కిసాన్ సంఘ్‌ను ప్రతి గ్రామంలో కమిటీలు ఏర్పాటు చేసి మరింత బలోపేతం చేయాలని ,ప్రతి మండలంలో నెలకు ఒకసారి తప్పనిసరిగా సమావేశాలు, నిర్వహించాలని ఆయన సూచించారు. రైతులకు లాబాసాటి ధర కల్పించేందుకు ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం తో పోరాటం కొనసాగిస్తున్నామని తెలిపారు. అలాగే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగ విఫలమైందని ఆయన విమర్శించారు. ఈ సందర్బంగా పూర్వ జిల్లా అధ్యక్షులు పి. అంజి రెడ్డి మాట్లాడుతూ సంఘం బలంగా ఉంటేనే రైతుల సమస్య పరిష్కారమవుతాయని సంగరెడ్డి జిల్లాలో భారతీయ కిసాన్ సంఘ్ అనేక విజయాలు ఆదించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంఘటన కార్యదర్శి దోనూరి రాము, రాష్ట్ర కోశాదికారి మాణిక్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ,కిష్టారెడ్డి ,జిల్లా ప్రదాన కార్యదర్శి రామకృష్ణరెడ్డి ,జిల్లా కోశాధికారి సదానంద రెడ్డి వీరన్న పటేల్ వివిధ గ్రామాల నుండి పెద్ద ఎత్తున రైతులు పాల్గొన్నారు.

## ఇందిరా మహిళా శక్తి సంబురాలలో చీరల పంపిణీ

**కేసముద్రం/ప్రజాపక్షం:**కేసముద్రం మండల పరిషత్ కార్యాలయ పరిధిలోని రైతు వేదికలో సోమవారం కేసముద్రం మున్సిపల్ పరిధిలోని స్వయం సహాయక సంఘాల మహిళలకు ఇందిరా మహిళా శక్తి సంబురాలలో భాగంగా చీరలను పంపిణీ చేశారు. మున్సిపల్ కమీషనర్ టి.శ్రీనివాస రావు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కేసముద్రం వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గంట సంజీవ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం, ప్రస్తుత ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని గమనించాలని, గతంలో ఎన్నో ఇబ్బందులు పడ్డామని, ప్రస్తుత ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేస్తూ అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో చిన్న తప్పు కూడా జరగదనీ, రాబోయే రోజుల్లో ప్రతీ సందర్భంలో ప్రభుత్వానికి అండగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అల్లం నాగేశ్వర రావు, ఆర్‌టిఏ సభ్యుడు రావుల మురళి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు దస్రు నాయక్, మార్కెట్ డైరెక్టర్ వసంతరావు, ఇనుగుర్తి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కూరెల్లి సతీష్, డిఎంసి విజయ, పట్టణ సమైక్య అధ్యక్షురాలు అనితతో పాటు ఆర్‌పిలు సింగారపు నర్మద, మేడి లక్ష్మి , ఉమ, అనసూయ, సుశీల, సునీత, స్వర్ణలత, సఫియా తదితరులు పాల్గొన్నారు.

## మహబూబాబాద్‌లో జనసేన పార్టీ కార్యాలయం ప్రారంభం

**ప్రజాపక్షం/మహబూబాబాద్:**మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో జనసేన పార్టీ కార్యాలయాన్ని చిరంజీవి ఫ్యాన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్‌డి మునీర్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా 15 వ వార్డు మరియు 30 వ వార్డు నుండి వివిధ పార్టీల నుండి జనసేన పార్టీ లో చేరారు. దీనిలో భాగంగా జనసేన పార్టీ తరఫున 15 వ వార్డు నుండి కే ఉదయ్ కుమార్ మరియు 30 వ వార్డు నుండి వేర్పుల ప్రత్యూష అభ్యర్థులను మహబూబాబాద్ జిల్లా జనసేన పార్టీ మునిసిపల్ ఎన్నికల కోఆర్డినేటర్ దాసరి రావిష్ ప్రకటించారు. ఈ సందర్భంగా రావిష్ మాట్లాడుతూ జనసేన పార్టీ అభ్యర్థులను మానుకోట ప్రజలు ఆశీర్వదించాలని, మిగతా వార్డులు కూడా త్వరలో ప్రకటిస్తామని, వార్డుల్లో అభివృద్ధి జనసేన పార్టీతోనే సాధ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌డి మునీర్, దాసరి అర్పిక, మోదుగు కాటయ్య, చక్రపాణి గౌడ్, ఆదర్ల రఘు, గోపాల్, ఆసిఫ్, చింతా రమేష్, సందీప్, వివేక్, జన సైనికులు, వీర మహిళలు పాల్గొన్నారు.

# శాస్త్రీయ ఆవిష్కరణలతో అభివృద్ధిశగా కొత్త భవిషత్తు వైపు పయనిస్తున్న భారత్

## దేశాభివృద్ధికి సాంకేతికతే వెనునదన్ను
## జిల్లా కలెక్టర్ ప్రావీణ్య





**ప్రజాపక్షం/ సంగారెడ్డి:**నేటి విద్యార్థులు తమ ఆవిష్కరణలు సృజనాత్మక ఆలోచనలతో భవిష్యత్‌లో దేశాభివృద్ధి కి దోహదపడే రేపటి శాస్త్రవేత్తలుగా ఎదుగుతారని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అన్నారు. రామచంద్రపురం మండలం కొల్లూరు గాడియం ఇంటర్నేషనల్ స్కూల్ క్యాంపస్ లో ఏర్పాటు చేసిన దక్షిణ భారత వైజ్ఞానిక ప్రదర్శన 2026 ను జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ,టీజీఐసి చైర్పర్సన్ నిర్మల జయప్రకాష్ రెడ్డి, ఎస్సీ ఈఆర్‌గీ డైరెక్టర్ రమేష్, విఐటిఎం సాదు భాస్కర్, విద్యాశాఖ డైరెక్టర్ నవీన్ నికోలస్‌లతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య మాట్లాడుతూ విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడమే లక్ష్యంగా ఈ తరహా వైజ్ఞానిక ప్రదర్శనలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దక్షిణ భారతదేశంలోని తెలంగాణ ,ఆంధ్రప్రదేశ్, తమిళ నాడు ,కర్ణాటక ,కేరళ, పుదుచ్చేరి రాష్ట్రాల నుంచి వచ్చిన విద్యార్థులు తమ రాష్ట్రాలకు ప్రతినిధ్యం వహిస్తూ పాల్గొనడం గర్వకారణమన్నారు. ప్రతి విద్యార్థి తన విజ్ఞానం ఆలోచనలతో దేశ భవిష్యత్తును నిర్మించే ప్రతినిధిగా ఎదగాలని ఆకాంక్షించారు. సైన్స్ పెయిర్‌లో విద్యార్థులు ప్రదర్శిస్తున్న పలు శాస్త్రీయ ప్రయోగాలు వారి సృజనాత్మకతకు నిదర్శనమని తెలిపారు. నేటి పిల్లలు ప్రశ్నించే మనస్తత్వంతో శాస్త్రీయ ఆలోచనలతో ముందుకు వస్తున్నారని పేర్కొన్నారు. భారత దేశ అబివృద్ధిలో శాస్త్రీయ ఆవిష్కరణల పాత్ర అత్యంత కీలకమని ,భవిష్యత్ భారత్ శాస్త్రసాంకేతిక ఆదారంగా ముందుకు సాగుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు. తెలంగాణ ప్రభుత్వం తెలంగాణ రైజింగ్ 2047విజన్ లో శాస్త్రీయ దృక్పథానిన ప్రోత్సహించడం ప్రధాన లక్ష్యమని తెలిపారు. అనుభవాత్మక విద్య ద్వారా శాస్త్రీయ దృక్పథానిన పెంపొందించాలని ఇది కేవలం పాఠశాలలకే కాకుండా పాలిటెక్నిక్ కళాశాలలు ,ఐటీఐటు, ఆడ్వాన్స్ డేట్రైనింగ్ సెంటర్లను వరకు విస్తరించాలన్నారు. ఈ తరహా సైన్స్ పెయిర్లు విద్యార్థుల్లో నేర్చుకునే తపనను పెంపోదింస్తాయని తెలిపారు. ప్రదర్శనలో పాల్గొన్న ప్రతి విద్యార్థి ప్రతి ఎగ్జిబిట్‌ను పరిశీలించి నేర్చుకుని అనుభవం పొందాలని సూచించారు. నేటి విద్యార్థులు చేస్తున్న చిన్న చిన్న ఆవిష్కరణలే రేపటి భారత దేశానికి మార్గనిర్దేశం చేసి గొప్ప శాస్త్ర వేత్తలను తిర్చిదిద్దుతాయని ఆశాబావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా టీజీఐఐసి చైర్‌పర్సన్ నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు వైజ్ఞానికంగా ముందంజలో ఉండాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. అన్ని వసతులతో కూడిన విద్యా సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. దేశ అభివృద్ధికి సాంకేతికతే వెన్ను దన్నుగా నిలుస్తుందని విద్యార్థులు శాస్త్రీయ నైపుణ్యాలు పెంపొందించుకుని మరింత ఎదగాలని సూచించారు. విద్యాశాఖ డైరెక్టర్ నవీన్ నికోలస్ మాట్లాడుతూ ఎస్సీ ఆర్జీ బిఐటీఎం విద్యాశాఖ సంయుక్త ఆద్వర్యంలో జిల్లా యంత్రాంగం సహకారంతో ఈవైజ్ఞానిక ప్రదర్శనను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రదర్శన లో ఇండివిద్యుల్ గ్రూప్ టీచర్లకు సంబందించిన 199 ఎగ్జిబిట్లు ,అలాగే 24 ఎన్‌జిఓల సైన్స్ స్టాళ్లు , ఏర్పాటు చేసినట్లు తెలిపారు. .400 మందికి పైగా విద్యార్థులు ,ఉపాధ్యాయులు పాల్గొంటుండగా ప్రతి రోజు సుమారు 4 వేల మంది పాఠశాల విద్యార్థులు ఈ ప్రదర్శనను వీక్షించేలా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. అంతకు ముందు వివిధ పాఠశాలల విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయసంస్థ చైర్మేన్, అంజయ్య, కార్పోరేటర్ పుష్పనగేష్, అడిషనల్ కలెక్టర్ పాండు, గాడియ స్కూల్ ప్రిన్సిపాల్ కీర్తిరెడ్డి, సిఈఓ రామకృష్ణరెడ్డి, విద్యాశాఖ ఆర్జిడీలు సత్యనారాయణ రెడ్డి, శ్రీనివాస్ జూరీ సభ్యులు డిఈఓ వెంకటేశ్వర్లు ,జిల్లా సైన్స్ అధికారి సిద్దారెడ్డి, గైడ్ సిద్దారెడ్డి గైడ్ టీచర్లు హెచ్‌ఎంలు, ఉపాద్యాయులు ,విద్యార్థులు వి ద్యాశాఖ అధికారులు ఎంఈఓలు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులపై సమీక్షా



**ప్రజాపక్షం/జగదేవ్‌పూర్:**మండలంలో చేపట్టే అభివృద్ధిపనులపై ఎంపిడిఒ వేణుగోపాల్‌రెడ్డి ఆయా శాఖల అధికారులతో సోమవారం సిమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపిడిఒ మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం ద్వారా పనులు చేపట్టి కూలీలకు పని కల్పించాలని పేర్కొన్నారు. అదేవిధంగా గ్రామాల్లో నర్సరీలలో మొక్కలు పెంచేందుకు ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు. సిఎం కప్ క్రీడాల్లో గ్రామాల్లో యవత, విద్యార్థులు పాల్గొనేలా పంచాయతీ కార్యదర్శులు చోరవ చూపాలన్నారు.

# మాజీ ఎంపిపి అనిల్‌రెడ్డి ఇంటిపై దాడి

## 14 మందిపై కేసు నమోదు
## ఆరుగురురిమాండ్, 8 మంది పరారీలో

**ప్రజాపక్షం/అల్లాదుర్గం:**మెదక్ జిల్లా అల్లాదుర్గం గ్రామంలో మాజీ ఎంపీపీ అనిల్ కుమార్ రెడ్డి, మాజీ సర్పంచ్ అంజి యాదవ్, పై దాడి కేసులో 14 మందిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ శంకర్ తెలిపారు. పంచాయతీ స్థలం విషయంలో అనిల్ కుమార్ రెడ్డి ఇంటి వద్దకు వెళ్లి గొడవ చేసి దాడి చేసిన వారిపై సిసి ఫుటేజీ ఆధారంగా విచారణ జరిపి పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసి ఆరుగురిని అరెస్టు చేసి రిమాండ్ తరలించినట్లు ఎస్సై పేర్కొన్నారు. 8 మంది పరారులో ఉన్నట్లు త్వరలో వారికి పట్టుకొని న్యాయస్థానానికి అప్పగిస్తామని తెలిపారు.

# ప్రజల సహకారంతో గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తా

## సర్పంచ్ బర్మ రాజమల్లయ్య



ప్రజాపక్షం/మద్దూరు/ధూల్మిట్ట : ప్రజల సహకారంతో బైరాన్‌పల్లి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శంగా తీర్చిదిద్దుతానని నూతన గ్రామ సర్పంచ్ బర్మ రాజమల్లయ్య, నూతన పాలకవర్గం సభ్యులు పేర్కొన్నారు. సోమవారం బైరాన్‌పల్లి గ్రామపంచాయితీ ఆద్వర్యంలో కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి గ్రామ సర్పంచ్ బర్మ రాజమల్లయ్య అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. ఎన్ఆర్ఈజిఎస్ నిధుల నుండి గ్రామ ఐఖ్య సంఘాల నూతన బిల్డింగ్ నిర్మాణం కోసం 20 లక్షల నిధులు మంజూరు కావడంతో స్థల పరిశీలనకు సభ ఆమోదం తెలిపారు. అలాగే రెండు అంగన్‌వాడి కేంద్రాలకు త్రాగునీటి వసతి కల్పించేందుకు, పలు బీటి రోడ్డు పనులు, త్రాగునీటీ ట్యాంకుల శుభ్రం, రంగులు వేయించడం, గ్రామంలోని అన్ని వీధులకు స్ట్రీట్ లైట్స్ మరియు మురికి కాలువల మరమత్తులు వంటి వాటికి గ్రామసభ ద్వార ఆమోదం తెలిపారు. ఈసందర్భంగా సర్పంచ్ బర్మ రాజమల్లయ్య మాట్లాడుతూ, గ్రామం అభివృద్ధికై కృషిచేస్తామని, గ్రామంలోని అర్హులైన అందరికి ప్రభుత్వం ద్వార సంక్షేమ పథకాలు అందిస్తామని తెలిపారు. ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరించేందుకు కృషిచేస్తామన్నారు. ప్రజలకు కష్టసుఖాల్లో పాలుపంకుంటామని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ సిద్దులు, తాజా వార్డు సభ్యులు, గ్రామ అంగన్ వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు

# పటాన్‌చెరులో ఘనంగా 36వ మైత్రి క్రికెట్ కప్ప పోటీలు

## క్రీడలపై ఆసక్తి పెంపొందించుకోవాలి
## ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి



**ప్రజాపక్షం/ పటాన్‌చెరు:** నేటి తరం యువత క్రీడలపై ఆసక్తి పెంపొందించుకోవాలని పటాన్‌చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. క్రికెట్ అభివృద్ధికి మైత్రి క్రికెట్ క్లబ్ చేస్తున్న సేవలు అభినందనీయమని అన్నారు. పటాన్చెరు డివిజన్ పరిధిలోని మైత్రి మైదానంలో మైత్రి క్రికెట్ క్లబ్ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన 32వ మైత్రి క్రికెట్ ట్రోపిని సోమవారం ఉదయం లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ దశాబ్దాల చరిత్ర కలిగిన మైత్రి మైదానాన్ని క్రీడారంగానికి కేంద్రంగా తీర్చిదిద్దామని తెలిపారు. మూడు సంవత్సరాల క్రితం 7 కోట్ల 50 లక్షల రూపాయలతో ఆధునిక వసతులతో మైదానాన్ని తీర్చిదిద్దామని తెలిపారు. గత 36 సంవత్సరాలుగా ప్రతి ఏటా క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్న ఘనత మైత్రి క్రికెట్ క్లబ్ కి దక్కిదని తెలిపారు. నియోజకవర్గంలోని క్రీడల పైన ఆసక్తి పెంపోదించడమే లక్ష్యంగా జిల్లా రాష్ట్ర జాతీయ క్రీడలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. అత్యుత్తమ ప్రదర్శన చేస్తున్న క్రీడాకారులకు అండగా ఉంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రామచంద్రాపురం ,కార్పోరేటర్ పుష్ప నాగేష్, జిల్లా పరిషత్ వైస్ చేర్మన్ ప్రభాకర్ పారిశ్రామికవేత్తలు కె.సత్యనారాయణరెడ్డి, సి సత్యనారాయణరెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయకుమార్, మాజీ కార్పోరేటర్ సఫానదేవ్, సిఐ వినాయక్ రెడ్డి ,మైత్రి క్రికెట్ క్లబ్ అధ్యక్షులు హనుమంతరెడ్డి, కబడ్డీ జాతీయ క్రీడాకారుడు శ్రీనివాస్‌రెడ్డి, సీనియర్ నాయకులు ,గూడెం మధుసూదన్‌రెడ్డి ,నర్రా బిక్షపతి ,ఇక్బాల్ ,శ్రీదర్‌చారి ,వృథ్విరాజ్, వెంకటేష్ , , ఎల్లయ్య, గిరి సంజీవ రెడ్డి ,మైత్రి క్రికెట్ క్లబ్ సభ్యులు క్రిడాకారులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి వారధులుగా పనిచేయాలి

## -మండల పార్టీ అధ్యక్షులు సుదర్శన్‌గౌడ్



**ప్రజాపక్షం/శివ్వంపేట:** సిఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమ పథకాలను ప్రజలలోకి తీసుకెళ్లి పార్టీ బలోపేతానికి కలసికట్టుగా పనిచేయలని మండల కాంగ్రెస పార్టీ అద్యక్షులు కొడకంచి సుదర్శన్‌గౌడ్ అన్నారు. సోమవారం శివ్వంపేటలో అన్ని గ్రామాల కాంగ్రెస్ పార్టీ గ్రామకమిటీ అధ్యక్షులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సుదర్శన్‌గౌడ్ మాట్లాడుతూ బేషజాలకు పోకుండా కాంగ్రెస్ పార్టీ అదిష్టానం సూచించే ప్రతీ కార్యమంలో విధిగా పాల్గొనాలని ఆయన సూచించారు. కార్యకర్తలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటూ కాంగ్రెస్ పార్టీకి ప్రభుత్వానికి వారధులుగా కష్టపడి పనిచేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు బాసంపల్లి శ్రీనివాస్‌గౌడ్, మంతూరి రమేష్‌గౌడ్, కందికొండ అశోక్, చెన్నాపూర్ రాజిరెడ్డి, సత్యనారాయణ, మల్లవరం వెంకట్‌రెడ్డి, పెద్దగొట్టిముక్ల బోయిని నాగరాజు, పాంబండ నర్సింహాచారి తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మినర్సింహస్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే హరీష్‌రావు



**ప్రజాపక్షం/సిద్దిపేట :** సిద్దిపేట జిల్లా పుల్లూరు బండ స్వయంభూ లక్ష్మి నర్సింహస్వామి మహిమాన్వితమైందని..ఇక్కడ నర్సింహ స్వామి స్వయంభుగా వెలిసారని. భక్తులు కోరికలు తీర్చే కొంగు బంగారంగా విరజిల్లుతున్నారని మాజీ మంత్రి హరీష్‌రావు అన్నారు. సోమవారం సాయంత్రం మాజీ మంత్రి హరీష్‌రావు పుల్లూరు బండ లక్ష్మి నర్సింహస్వామి క్షేత్రాన్ని సందర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ నిర్వాహకులు మాజీ మంత్రి హరీష్‌రావుకు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం వేద ఆశీర్వచనం చేశారు. ఈసందర్భంగా పుల్లూరు బండ జాతర పల్లె సంస్కతి,సంప్రదాయాలకు నిలువుటద్దమన్నారు. పుల్లూరు బండ క్షేత్రాన్ని పర్యాటక,అధ్యాత్మికంగా తీర్చిదిద్దేందుకు కృషిచేస్తామన్నారు. వచ్చే జాతర నాటికి చిన్న జియర్‌స్వామి ఆధ్వర్యంలో ఆలయానికి ధ్వజస్థంబం, తిరుపతి నుండి వచ్చిన స్వామి మూలవిరాట్ ప్రతిష్ట కార్యక్రమం ఘనంగా చేసుకుందామన్నారు. సిద్దిపేట జిల్లాలో గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో సుమారు 80 కోట్ల రూపాయల ఆలయాల అభివృద్ధి చేసుకోవచ్చున్నారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ లత, నాయకులు చిన్న వెంకటేశ్వర్‌రావు, వంశపార్యఅర్చకులు కలకుంట రంగచార్యులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర అదనపు కార్యదర్శిగా దుబాసి సుభాస్కర్ ఎన్నిక

**ప్రజాపక్షం/నిజాంపేట్:**తెలంగాణ పాంత ఉపాధ్యాయ సంఘం (టిపియూఎస్ తపస్) హైదరాబాద్ నారాయణగూడ కేషవమెమోరియల్ పాఠశాలలొ రాష్ట్ర కమిటీ ఏర్పాటు చెయడం జరిగింది. ఈ కమిటీలో తూప్రన్ మండలం ఇస్లాంపూర్ పాఠశాలలో పని చేస్తున్న దుభాషి భాస్కర్ గారిని రాష్ట్ర అదనపు ప్రధాన కార్యధర్శిగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సంఘం నాపైన నమ్మకం ఉంచి ఈ భాద్యత ఇచ్చినందుకు రాష్ట్ర కమిటీకి క్రుతగ్నతలు తెలియచేస్తూ. ఉపాధ్యాయుల సమస్యల కోసం అహర్నిషలు క్రుషి చెసి సంఘ అభివృద్ధికి పాటుపడతానని అలాగె ఉపాద్యాయ రంగ సమస్యల పరిష్కారంలో ముందుండి పోరాడతానని తెలియచేసారు

## ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు చేపట్టాలి

**ప్రజాపక్షం/భూపాలపల్లి :** ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ అన్నారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుండి మొత్తం 27 దరఖాస్తులు స్వీకరించి, దరఖాస్తులను పరిష్కరించేందుకు సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్‌మెంట్ చేసినట్లు పేర్కొన్నారు. ఈ ప్రజావాణిలో వచ్చిన అన్ని దరఖాస్తులు రానున్న ప్రజావాణి నాటికి పూర్తిగా పరిష్కారమయ్యేలా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు. సమస్యల పరిష్కారం కోసం ప్రజలు సుదూర ప్రాంతాల నుంచి కార్యాలయానికి వస్తున్నారని, అందువల్ల అధికారులు పరిష్కారానికి బాధ్యతాయుతంగా పనిచేయాలని తెలిపారు. దరఖాస్తుల పరిష్కారంలో పర్యవేక్షణ లోపిస్తే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పజా సమస్యల పరిష్కారంలో ప్రజాపక్షం ముందడుగు

**ప్రజాపక్షం/శివ్వంపేట :** ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రజాపక్షం జాతీయ దినపత్రిక ముందుంటుందని మాజీ జడ్పీటీసీ పబ్బమహేశ్‌గుప్తా అన్నారు. సోమవారం ఆయన కార్యాలయంలో శివ్వంపేట ప్రజాపక్షం రిపోర్టర్ బుర్ర మహేశ్‌గౌడ్‌తో కలిసి ప్రజాపక్షం 2026 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆయన చేతులమీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ నిత్యం పీడిత ప్రజల పక్షాన ప్రత్యేక కథనాలు రాస్తూ ప్రజాపక్షం దినపత్రిక తనవంతు కృషిగా సమాజంలో ప్రజల పక్షాన క్రియాశీలక పాత్ర పోషిస్తుందని ఆయన అన్నారు. ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా నిలుస్తూనే నిజాలను నిర్భయంగా రాస్తూ పేదల కష్టాలను కళ్లకు కట్టినట్లు వార్తలు రాస్తూ అధికారులు అందిస్తున్న సమాచారాన్ని ప్రజలకు చేరవేయడంలో ప్రజాపక్షంకు ప్రత్యేక స్థానం ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ సలహాదారుడు ముంద్రాతి బాలేష్ తదితరులు ఉన్నారు.

## రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి



**ప్రజాపక్షం/గూడూరు:** ఆటో చెట్టును ఢీకొట్టిన సంఘటనలో అందులో ప్రయాణిస్తున్న ఈసం భూక్య దూదియా చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందింది. వివరాల్లోకి వెళితే మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం హనుమంతు గ్రామానికి చెందిన భూక్య దూదియ తండ్రి (దేవులు) వ్యక్తి ఎరువులు తీసుకురావడం కోసం గూడూరు మండల కేంద్రంకు వచ్చి తిరుగు ప్రయాణంలో మట్టవాడ చెందిన ఆటోలో వెళ్తున్న క్రమంలో హనుమాన్ తండా గ్రామంలోని హనుమాన్ టెంపుల్ దగ్గర ఉన్న చెట్టుకు అదుపుతప్పి ఆటో ఢీకొట్టి పల్టీలు కొట్టగా ఆటోలో ఉన్న భూక్య దూదియ, మరో ఇద్దరు ఈసం పల్లవి, యశ్వర్ధన్‌లకు గాయాలయ్యాయి. వెంటనే 108 వాహనంలో మహబూబాబాద్‌లోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తుండగా రాత్రి ఏడు గంటల ప్రాంతంలో భూక్య దూదియ మృతి చెందింది. మిగతా ఇద్దరు చికిత్స పొందుతున్నారు. సంఘటనపై మృతుడి కుమారుడు భూక్య లక్ష్మణ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆటో డ్రైవర్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ గిరిధర్‌రెడ్డి తెలిపారు.

## తాగునీరు వ్యవస్థ అస్థవ్యస్తం, నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులు

**కేసముద్రం/ప్రజాపక్షం:** మండలంలోని ఇంటికన్నె గ్రామంలోని 3వ, 4వ వార్డుల పరిధిలో గత రెండు నెలలుగా త్రాగునీరు సరఫరా చేసే పైప్‌లైన్ పగిలి నీరు బయటకు రావడంతో త్రాగునీరు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నా గ్రామ కార్యదర్శి పట్టించుకున్న దాఖలాలు లేవని గ్రామ ప్రజలు తెలిపారు. ఇప్పటికైనా నూతనంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులు అధికారులు గ్రామ ప్రజల త్రాగునీరు సమస్యను పరిష్కరించాలని, లేనిచో వచ్చే వేసవి నాటికి ప్రజలు నానా ఇబ్బందులకు గురి కావాల్సి గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు ఉప్పలయ్య, లచ్చమ్మలు ఆవేదన వ్యక్తం చేశారు.

# ప్రజలకు నాణ్యమైన, రుచికరమైన ఆహారం అందించాలి

### ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి

**ప్రజాపక్షం/పాలకుర్తి:** ప్రజలకు నాణ్యమైన, రుచికరమైన ఆహారం అందించి అభివృద్ధి సాధించాలని ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి అన్నారు.సోమవారం మండల కేంద్రంలో అంగోత్ శ్రీనివాస్ నూతనంగా ఏర్పాటు చేసిన ఏ1 సెంట్రల్ బిర్యానీ మెస్, మండి బిర్యానీ సెంటర్‌ను ఆమె ప్రారంభించారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కొత్త వ్యాపారాలు పట్టణ అభివృద్ధికి తోడ్పడుతాయని, యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తాయని పేర్కొన్నారు. ప్రజలకు రుచికరమైన, నాణ్యమైన ఆహారాన్ని అందిస్తు వ్యాపారం విజయవంతంగా సాగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గిరగాని కుమార స్వామి, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ లావుడియా మంజుల భాస్కర్, మదార్, కమ్మగాని నాగయ్య, నాయకులు రాఘవరావు, యాకయ్య, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



# సర్పంచ్‌లు ప్రజల మన్ననలు పొందేలా పనిచేయాలి

**ప్రజాపక్షం/భూపాలపల్లి :** సర్పంచులు ఐదేళ్ల విజయవంతంగా పనిచేసి అభివృద్ధిలో ప్రజల మన్నలు పొందాలని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు. సోమవారం జిల్లా కేంద్రం లోని బాలుర బీసీ సంక్షేమ వసతి గృహలో పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో భూపాలపల్లి, రేగొండ, కొత్తపల్లి గోరి, గనపురం, మహదేవపూర్ మండలాల సర్పంచులకు 5 రోజుల పాటు నిర్వహించనున్న శిక్షణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సర్పంచులు శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. 5 రోజుల పాటు 19 అంశాలపై పంచాయతి రాజ్ అధికారులు సమగ్రమైన శిక్షణ ఇస్తారని ఒక్క రోజు గైర్హాజరు కాకుండా శిక్షణలో పాల్గొనాలని సూచించారు. గ్రామ అభివృద్ధిలో సర్పంచులు చాలా కీలకమని సూచించారు. ఎలాంటి పొరపాటుకు తావు లేకుండా రాజకీయాలకు అతీతంగా నిష్పక్షపాతంగా అభివృద్ధిలో భాగస్వాములు కావాలన్నారు. గౌరవాన్ని కాపాడుతూ అభివృద్ధిలో ముందంజలో ఉండాలని సూచించారు. మూడు నెలలకు ఒకసారి గ్రామసభలు నిర్మించి గ్రామాభివృద్ధికి ప్రణాళికలు రూపొందించాలని అన్నారు. మీ ఊరికి మీరే అభివృద్ధి ప్రదాతలని ఎలాంటి వత్తిడిలు, విభేదాలకు తావులేకుండా ప్రజలు ఇచ్చిన గౌరవాన్ని కాపాడాలని సూచించారు. గ్రామ సమస్యలు సర్పంచ్ లకే తెలుస్తాయని, పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ, అభివృద్ధిలో గ్రామాలు రోల్ మోడల్ గా నిలవాలని సూచించారు. గ్రామాల సమగ్రాభివృద్ధిలో సర్పంచులు యొక్క బాధ్యత చాలా కీలకమన్నారు. గ్రామాలు అభివృద్ధి ద్వారా జిల్లా అభివృద్ధి సాధ్యమని తెలిపారు. మహాత్మా గాంధీ గ్రామాలే పట్టణాలను పట్టుకొమ్మలని తెలిపారు. సర్పంచులు టీం వర్క్ గా పనిచేసి గ్రామాభివృద్ధిలో భాగస్వాములు కావాలన్నారు. అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా పనిచేయాలని అన్నారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డిపిఓ శ్రీలత డివిజనల్ పంచాయతీ అధికారి మల్లికార్జున రెడ్డి, భూపాలపల్లి, రేగొండ, కొత్తపల్లి గోరి, గనపురం, మహదేవపూర్ మండలాల ఎంపీడీవోలు ఎంపిఓలు తదితరులు పాల్గొన్నారు.



# గుండెపోటుతో బిఆర్ఎస్ నాయకుడు మృతి

**ప్రజాపక్షం/భూపాలపల్లి :** భూపాలపల్లి పట్టణ బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా సేవలందించిన బేతోజు భరత్ కుమార్ చారి (బీబీ చారి) గుండెపోటుతో ఆకస్మికంగా మరణించడం తీవ్ర విషాదాన్ని కలిగించిందని, ఆయన అకాల మరణం పార్టీకి తీరని లోటని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా బిబి చారి పార్థివ దేహానికి పూలమాల వేసి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, యువకులతో సమానంగా పోటీ పడుతూ, అందరికీ సలహాలు సూచనలు అందిస్తూ, స్నేహపూర్వక స్వభావంతో రాజకీయాల్లో తనదైన ముద్ర వేసిన వ్యక్తిగా ఆయన మరణం బిఆర్ఎస్ పార్టీకి తీరని లోటు అని పేర్కొన్నారు. బీబీ చారి పార్టీ కోసం చేసిన సేవలు ఎప్పటికీ మరువలేనివని అన్నారు. బిబి చారి పార్థివదేహానికి నివాళులర్పించిన మధుసూదనాచారి బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బి.బి చారీ గుండెపో టుతో మరణించిన విషయాన్ని తెలుసుకొని వారి నివాసానికి వెళ్ళి పార్థీవ దేహానికి పూలమాల వేసి శాసన మండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదన చారి బీబీ చారి పార్థివ దేహానికి శ్రద్ధాంజలి ఘటించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ఆర్అండ్‌బి ఇంజనీరింగ్ చీఫ్ మోహన్‌నాయక్‌కు ఘన సన్మానం



**ప్రజాపక్షం/ములుగు:** మేడారం టెంపుల్ డెవలప్‌మెంట్ కమిటీ చైర్మన్‌గా ఆర్అండ్‌బి ఇంజనీర్ ఇన్ చీఫ్ జె మోహన్ నాయక్ ఆధ్వర్యంలో ఆలయ నవీకరణ, అభివృద్ధి పనులను సకాలంలో విజయవంతంగా పూర్తి చేసిన సందర్భంగా మేడారంలో పనుల ప్రగతిపై ఇంజనీర్ ఇన్ చీఫ్ రివ్యూ చేశారు. ఇలాంటి చారిత్రక ఘట్టంలో రహదారులు, భవనాల శాఖ ఇంజనీర్‌లు బృహత్తర బాధ్యతలు నిర్వహించడం అనుకున్న సమయంలో పూర్తి చేయడం రహదారులు, భవనాల శాఖకు గర్వకారణమవుతుందని, రాష్ట్ర నలుమూలల నుండిఈ మేడారం విచ్చేసిన ఆర్అండ్‌బి ఇంజనీర్‌లకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ నుండి జిల్లా అధ్యక్షులు ఏం సంపత్‌రావు, సెక్రటరీ కందుల జీవన్ కుమార్, కిరణ్ కుమార్‌లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు రహీం రాజు, రాజ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు. మేడారం గద్దెల పునర్నిర్మాణం కోసం పనిచేసిన ఇంజనీర్స్ రాఘవరెడ్డి ఎస్ఈ, ఈఈ సురేష్‌బాబు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి శ్యాంసింగ్, డిఈఈ పడియా, ఏఈఈలు నాగరాజు, రత్న శేఖర్, రాకేష్, సాయి, తేజ, అవినాష్, వెంకటేష్‌లను ఘనంగా సన్మానించారు. మేడారం జాతర పూర్తయ్యే వరకు ఎలాంటి ఆటంకాలు జరగకుండా అధికారులు అందుబాటులో ఉండి పర్యవేక్షించాలని మోహన్‌నాయక్ అధికారులకు సూచించారు.

## నిత్యశ్రీ చైత్ర మృతుల రిపోర్ట్ ను బయట పెట్టాలి

**ప్రజాపక్షం/మహబూబాబాద్:** నిత్య, చైత్ర మృతుల విచారణ కమిటీ రిపోర్ట్ ను బయట పెట్టాలని బిఎస్‌పిరాష్ట్ర నాయకులు దార్ల శివరాజ్ సంబంధిత అధికారులను డిమాండ్ చేశారు. ఈ రోజు మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని కోర్టు ముందున్న రాజ్యాంగ నిర్మాతదా అంబేద్కర్ విగ్రహం ముందు చైత్ర, నిత్య ల తల్లి తండ్రులతో కలిసి బిఎస్‌పి ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు . ఈ సందర్భంగా శివరాజ్ మాట్లాడుతూ సుమారు నెల రోజుల క్రితం మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం, గిరిపురం గ్రామం, ఇటుకల గడ్డ తండాకు చెందిన భూక్యా రవీందర్ రేణుకల కూతురు చైత్ర (వయసు04 సంవత్సరాలు), భూక్యా సురేష్ నీలా ల కూతురు నిత్యశ్రీ (వయసు 4 సంవత్సరాలు)ఎప్పటిలాగే ఇటుకల గడ్డ తండాల్లోని అంగన్వాడీ సెంటర్ కు వెళ్లగా వారికి అంగన్వాడీ టీచర్ మరియు ఆయాల పర్యవేక్షణలో స్నాక్స్ వడియాలు పెట్టగా వాటిని తిన్న నలుగురు పిల్లలకు ఫుడ్ పాయిజన్ అయి హాస్పిటల్ లో అడ్మిట్ చేయగా ఇద్దరు కోలుకోగా చైత్ర, నిత్య శ్రీ లు కొద్ది రోజుల వ్యవధిలో మరణించగా జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ,డిడబ్ల్యుఓ, డిఎం అండ్ హెచ్ఓ, కలెక్టర్ దృష్టి లో ఉన్నా విచారణ పేరుతో 5మెన్ కమిటీ వేసి సుమారు నెల రోజుల కావస్తున్న విచారణ సమాచారం బయటికి రాకపోగా సంబంధిత అంగన్వాడీ టీచర్, ఆయా లో పై ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆయన అన్నారు. హెల్త్ డిపార్ట్ మెంట్ కూడా ఇంతవరకు పిల్లలు ఎలా చనిపోయారో రిపోర్ట్ ఇవ్వలేదు అని ఆయన వాపోయారు. ఈ విషయాల పై తక్షణమే కలెక్టర్ స్పందించి చర్యలు తీసుకోవాలని లేని యెడల బిఎస్‌పి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని ఆయన హెచ్చరించారు. కార్యక్రమం లో బిఎస్‌పి నాయకులు హలావత్ రంజిత్, హలావత్ ప్రమీల , బాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.